# Telugu Bhakti Pages

**www.telugubhakti.com**

**Printer friendly version**

**Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.**

**Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/**



# భక్తి పాటలు - భజనలు

## అనుగ్రహం మరియు రచన : శ్రీ వేంకటేశ్వర స్వామి

## లేఖనం - పరిటాల గోపికృష్ణ

1

రామ రామ రామ రామ రామమంత్రం తారకం

జానకి మనోహరం సర్వపాప నాశకం

కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణగీతామృతం

గోపికావల్లభం భుక్తి ముక్తి దాయకం

శివ శివ శివ శివ శివ శివ శివపంచాక్షరం

పార్వతీ నాయకం వందనం నిరంతరం

బ్రహ్మదేవ బ్రహ్మదేవ బ్రహ్మదేవ చతుర్ముఖం

సరస్వతీ సుధాకరం అనంతసృష్టి కారకం

దుర్గ దుర్గ దుర్గ దుర్గ మహిషాసుర మర్దనం

దుష్ట సంహారకం భక్త రక్షాకరం

శ్రీనివాస శ్రీనివాస శ్రీనివాస శ్రీనిధిం

పద్మప్రియాకరం తిరుమలగిరివాసకం

రంగనాథ రంగనాథ రంగనాథ రంజకం

శ్రీరంగ వాసకం సమస్త భక్త వందితం

జగన్నాథ జగన్నాథ జగదోద్ధారకం

సకల శాస్త్ర సారకం జననమరణదూరకం

సిద్ధిబుద్ధి సిద్ధిబుద్ధి సిద్ధిబుద్ధి గణపతిం

సర్వలోక పూజితం సర్వదుఃఖ హారకం

ఆంజనేయ ఆంజనేయ ఆంజనేయ మహాబలం

సదా బ్రహ్మచారిణం రామభక్త శ్రేష్ఠకం

సూర్యదేవ సూర్యదేవ సూర్యదేవ శుభప్రదం

సకల జీవ రక్షకం తిమిరధురి తాపహం

నవగ్రహం నవగ్రహం నవగ్రహం స్మరామితం

అనంత శక్తి దాయకం నమస్కరోమి ప్రతి దినం

సాయినాథ సాయినాథ సాయినాథ సద్గురుం

శిర్డీ నివాసకం భవసాగర పారకం

సమస్త దేవ సద్గురుం ప్రణామితం వినమ్రుతం

సర్వ మాయ వారణం సర్వబంధ ఖండనం

--------

2

రామ బోలో రామ బోలో రాం రాం రాం

శ్రీ రాం రాం రాం సీతా రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

శ్రీ శ్యాం శ్యాం శ్యాం రాధే శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో రామ బోలో రాం రాం రాం

హనుమత్ రాం రాం రాం దశరథ తనయా రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

అర్జునశ్యాం శ్యాం శ్యాం శ్యాం నంద నందన శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో రామ బోలో రాం రాం రాం

శబరి రాం రాం రాం కౌసల్య తనయా రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

ద్రౌపది శ్యాం శ్యాం శ్యాం యశోద నందన శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో రామ బోలో రాం రాం రాం

అయోధ్యా రాం రాం రాం రావణమర్దన రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

ద్వారక శ్యాం శ్యాం శ్యాం కంసమర్దన  శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో రామ బోలో రాం రాం రాం

గుహప్రియ రాం రాం రాం  సద్గుణ రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

సుధామా శ్యాం శ్యాం శ్యాం సుందర శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో రామ బోలో  రాం రాం రాం

రామదాసా రాం రాం రాం రఘు నందన రాం రాం రాం

శ్యామ బోలో శ్యామ బోలో శ్యాం శ్యాం శ్యాం

చైతన్య శ్యాం శ్యాం శ్యాం గోకుల నందన శ్యాం శ్యాం శ్యాం

రామ బోలో శ్యామ బోలో రాం శ్యాం రాం శ్యాం రాం

పురాణ పురుష రాం రాం పండరినాథ శ్యాం శ్యాం

---------

3

శంకర శివా శంభో శివా

శూలధర నాగభర శంకర శివా

ప్రళయ తాండవ శంకర శివా

గరళా కంఠ శంభో శివ

నంది వాహన శంకర శివా

చంద్రచూడామణి శంభో శివా

చర్మాంబరధర శంకర శివా

భస్మలేపిత శంభో శివా

పార్వతి ప్రియతమ శంకర శివా

అర్ధనారీశ్వర శంభో శివా

పంచాక్షర దేవర శంకర శివా

పరమ పవిత్ర శంభో శివా

లింగ ప్రభాసిత శంకర శివా

ఆత్మలింగ ప్రదాత శంభో శివా

ఆపత్బాంధవ శంకర శివా

భోళా శంకర శంభో శివా

నన్నుబ్రోవరా శంకర శివా

నా మొర వినరా శంభో శివా

శివ శివ శంకర శంభో శంకర

కైలాసవాస కరుణను గాంచరా

----------

4

రామ బినా మన్ కహా

శ్యామ బినా ధన్ కహా

రామ బినా భక్తి కహా

శ్యామ బినా భుక్తి కహా

రామ బినా రక్తి కహా

శ్యామ బినా శక్తి కహా

రామ బినా ధర్మ కహా

శ్యామ బినా కర్మ కహా

రామ బినా సత్య కహా

శ్యామ బినా స్నేహ కహా

రామ బినా సహజ కహా

శ్యామ బినా స్మరణ కహా

రామ బినా ముక్తి కహా

శ్యామ బినా మోక్ష కహా

రామ బినా రక్ష కహా

శ్యామ బినా ప్రేమ కహా

రామ శ్యామ స్మరణ బినా

జనన మరణ కటే కహా

---------

5

వినవే వినవే మనసా

విశదముగా నే చెప్పెద వినుము ॥వి॥

ధన మదములచే విర్ర వీగితివి

సుఖ సంపదలే శాశ్వతమంటివి

కాలము తీరిన కలిమిలేములౌ

వయసు మీరిన బాధలు మెండౌ ॥ వి ॥

కామ, క్రోధ, లోభ, మోహముల

కాలదన్నితివా కలుగును సుఖము

మద, మాత్సర్య అహంకారముల

అణగద్రొక్కితివా అందును స్వర్గము ॥వి॥

చదివితినని నువు హూంకరించితివి

నోటికి వచ్చిన దెల్ల ప్రేలితివి

పతనానికి అతి సులభ మార్గము

అహంకారమని తెలియవైతివి ॥వి॥

నీవు నేనను బేధము లేల

నీది నాదను వాదన లేల

నీదే నాదను భావన రానీ

బేధము వాదము సమసి పోవుగ ॥ వి ॥

వేదశాస్త్రముల సారంబిదియే

పుణ్య పురుషుల బోధన ఇదియే

హరి నామమే నీకనువగు మార్గము

ఆ దేముడే నీ కాత్మబంధువు ॥ వి ॥

--------------

6

వినవే వినవే మనసా

వినదగు నెవ్వరు చెప్పిన ॥ వి ॥

తారతమ్యముల బేధము వలదు

ధన నిరుపేదల భావన వలదు

కలిమి లేములు కావడి కుండలు

కాలచక్రము కడు బలమైనది ॥ వి ॥

కులమతములలో మునిగి తేలకు

వాదనలన్నీ వ్యర్థము నమ్ముము

ఎంత చదివిన ఎంత ఎదిగిన

అణుకువలోనే అతి బలమున్నది ॥వి ॥

కీలుబొమ్మల వేషధారులం

కర్మంబొకటే కడకు మిగులును

వేషభాషలు అశాస్వితములు

శాస్వతమైనది బ్రహ్మంబొకటే ॥వి॥

-------------

7

శివ శివ శివ శివ శంభో శంకర

సాంబ సదాశవ నమో నమో ॥ శివ ॥

గౌరీ వల్లభ అర్థనారీశ్వర

భోళా శంకర నమో నమో ॥ శివ ॥

చర్మాంబరధర భుజంగ భూషణ

భస్మలేపిత నమో నమో ॥శివ॥

గంగాధర హర చంద్రచూడామణి

త్రిశూలపాణి నమో నమో ॥శివ॥

లింగాకార గరళాకంఠా

నంది వాహనా నమో నమో ॥శివ॥

త్రయంబకేశ్వర చిదంబరేశ్వర

కాళహస్తీశ్వర నమో నమో ॥శివ॥

శ్రీశైల నాథ రామేశ్వర వాస

కాశీ పుర నాథ నమో నమో ॥శివ॥

చిదానంద చిద్విలాస

ద్వంద్వాతీత నమో నమో ॥శివ॥

------------

8

ఏమున్నదక్కడ ఏమున్నది

ఏడుకొండల మీద ఏమున్నది

శ్రీదేవి భూదేవి  కుడి ఎడమ నిలువ

శ్రీ వేంకటేశ్వరుని గుడి వున్నది

తిరుమలపుణ్య స్థలమున్నది ॥ ఏ ॥

అఖిలాండ బ్రహ్మాండ నాయకుండైనట్టి

ముల్లోకములనేలు శ్రీ మహావిష్ణువే

శ్రీ శ్రీనివాసుగా వెలసిన నిలచిన

భూలోక వైకుంఠ పురమున్నది

తిరుమల పుణ్యస్థలమున్నది ॥ ఏ ॥

భక్తుల కోరికలు భవబంధనాలు

అడుగడుగు దండాలు ఆపద మ్రొక్కులు

కడతేర్చగా వెలసె శ్రీ వేంకటేశుడై

తిరుమల పుణ్యస్థలమందున ॥ఏ॥

అహంకారము వీడ అర్పించు నీలాలు

అత్యాస వదలగ చెల్లించు ముడుపులు

ధనిక నిరుపేదల బేధములు వదలి

గోవింద గోవింద ఎలుగెత్తి పిలుపులు ॥ఏ॥

కొలచినవారికి కొంగు బంగారంబు

నమ్మని వారికి గాఢాంధకారంబు

ఇహపరములనిచ్చు ఏకైక దైవంబు

తిరుమలలో వెలిసె కలియుగ దైవముగ ॥ఏ॥

------------

9

బాధెందుకే మనస బాధెందుకే

నీకు బాధెందుకే మనస బాధెందుకే ||బా||

వింతైన లోకంబు వింతైన మనుషులు

వింతైన మాటలు వింతైన అర్థాలు |||బా||

చదువులు హెచ్చేను సంపద పెరిగేను

సంస్కారము తగ్గె సహనము చచ్చేను |||బా||

పదవి ఒకరికి పిచ్చి సంపద ఒక పిచ్చి

అహంకార మొకపిచ్చి అజ్ఞానము పిచ్చి |||బా||

వాదోపవాదాలు ఆత్మాభిమానాలు

బయటకొక మాట లోన వేరొక మాట |||బా||

ఎదుటవాని సుఖము ఓర్వలేని మనసు

తనకు లేదంటు మూల్గు నొక మనసు |||బా||

చింత చచ్చినగానీ పులుపు చావదే అయ్యో

ఆటుపోటులు తిన్న అలుపురాదేమయ్యో |||బా||

నయవంచనంబే నాట్యంబు ఆడేను

ముక్కుసూటిగ పోతే నూకలు తగ్గేను |||బా||

ఎదురాడవే మనస పోరాడవే మనస

ఎదురించి పోరాడి గెలుపొందవే మనస

ఈశ్వరుని తోడు వీడబోకే మనస

శాశ్వతంబైనది అది ఒక్కటే మనస |||బా||

------------

10

ఏమున్నదిచ్చట   ఏమున్నది మనస
నీదేమున్నదిచ్చట ఏమున్నది ॥ఏ॥

పుట్టినపుడు ఏమి తీసుకొనిరావు
పోవునపుడు నీతో ఏమియు పోదు
ఈ మధ్య వచ్చేది నీదని అంటే
వింతగాతోచేను మనసా
బహు వింతగా తోచేను మనసా ॥ఏ॥

తల్లి దండ్రులు ఎవరు, నీ భార్య ఎవరు
తోడ బుట్టినదెవరు, నీ పిల్లలెవరు
ఎవరు నీ బంధువులు, నీ కెవరు స్నేహితులు
ఇవి అన్నీ ఈ జన్మ బంధాలు కావా
ఎందుకేరుగవు నీవు ఏమిటి కర్మ ॥ఏ॥

ఈ భోగభాగ్యాలు ఈ పదవులు
అధికార దర్పాలు ఈ మిద్దెలు
శాశ్వతంబిందేది కాదని తెలిసి
దేని కోసమో నీకు ఈ పరుగులాట
ఎప్పుడు ఆగేను ఈ వింత ఆట ॥ ఏ॥

ఏమి సాధించావో యెంచుకొనిచూడు
ఎరుగవైతివి నిజము ఏమిటీ మాయ
నిక్కమైన మాట చెప్పెద వినుము
శరణు వేడుము నీవు  ఆ ఆత్మ బంధుని
ఇహ పరములయందు అతడే నీ తోడు ॥ఏ॥

--------

11

ఏది నాటక మేది నిజమో యెరుగలేని వాడను
ఏది సత్యమో ఏదసత్యమో యెంచలేని వాడను
ఏది మాయో ఏది మర్మమో తెలియలేని వాడను
శరణంటిగా నా దైవమా కరుణతో వివరించుమా ॥ఏది॥

ఆట పాటల యందున గడచి పోయెను బాల్యము
కామ, క్రోధ, లోభములలో కరిగి పోయెను యవ్వనం
వయసు ఉడిగెను మనసు చెదరెను జీవితము సగమాయెను
శరణంటిగా నా దైవమా కరుణించుమా ఇకనైనను ॥ఏది॥

తంత్ర మంత్ర జ్ఞాన మెరుగను పూజ యజ్ఞ క్రతువు లెరుగను
వేదముల విజ్ఞాన మెరుగను సాధన సంపత్తు లెరుగను
ఎరిగినది నే నొక్కటే దైవమే ఇక దిక్కని
చిత్త శుద్ధితో పిలిచితే తప్పక పలికేనని ॥ఏది॥

భక్తి కొంత అమరెను చిరు దీపము వెలుగొందెను
మసక చీకటుల మధ్య దారి కొరకై వెదకెను
శరణంటిగా నా దైవమా చేయూత నిచ్చి కావుమా
ప్రేమతో అలరించుమా స్వామి కరుణతో కని పించుమా ॥ఏది॥

-------

12

తల్లివి నీవే, తండ్రివి నీవే
గురువువు నీవే, నా దైవము నీవే
తల్లివి నీవే, నా తండ్రివి నీవే ॥తల్లి॥

చిన్న పిల్లల చిరునవ్వువు నీవే
చిరుపాదపు గజ్జల సవ్వడి నీవే ॥తల్లి॥

అందము నీవే, ఆనందము నీవే
అందము ఆనందములలో అంతరాత్మవు నీవే ॥తల్లి॥

కవితవు నీవే, కవివీ నీవే
కవితలో వున్న మధురిమ నీవే ||తల్లి||

ప్రియతమ నీవే, ప్రేయసి నీవే
ప్రేమలోన వున్న అనురాగము నీవే ||తల్లి||

సృష్టివి నీవే, ప్రళయము నీవే
సృష్టిలో వున్న ప్రతిస్పందన నీవే ||తల్లి||

కన్నతల్లిలోని ప్రేమవు నీవే
కడుపార భుజించే కష్టజీవివి నీవే ||తల్లి||

భక్తుడ నీవే, భక్తివి నీవే
ఫలియించిన భక్తికి పరమార్ధము నీవే ||తల్లి||

జీవుడ నీవే, దేముడ నీవే
జీవునిలోని ఆత్మ తత్వము నీవే ||తల్లి||

----------

13

| | | |
|---|---|---|
| శ్రీరామ రామ | జయ రామ రామ | సీతామనోజ్ఞ రామ |
| శ్రీరామ రామ | రఘు రామ రామ | ఓంకార రామ రామ |
| కౌసల్య రామ | సౌమిత్రి రామ | కైకేయి రామ రామ |
| దాశరథి రామ | జనకాత్మ రామ | అయోధ్య రామ రామ |
| భరతన్న రామ | లక్ష్మన్న రామ | శతృఘ్న రామ రామ |
| వాసిష్ట రామ | వాల్మీకి రామ | విశ్వామిత్ర రామ |
| హనుమంత రామ | గుహ రామ రామ | శబరీ మాత రామ |
| సుగ్రీవ రామ | మారీచ రామ | పక్షీంద్ర రామ రామ |
| గోపన్న రామ | త్యాగయ్య రామ | భక్తో వరద రామ |
| భద్రాద్రి రామ | భవబంధ రామ | భక్తానుగ్రహ రామ |
| పుణ్యాత్మ రామ | పురుషోత్త రామ | పురాణ పురుష రామ |
| కమనీయ రామ | కారుణ్య రామ | కరుణాంతరంగ రామ |
| మా తండ్రి రామ | మహనీయ రామ | మర్యాద పురుష రామ |

| | | |
|---|---|---|
| మాధుర్య రామ | మధురాక్ష రామ | మన్మధాకార రామ |
| ప్రార్థింతు రామ | పూజింతు రామ | పోషించు రామ రామ |
| తెరతీయి రామ | మమ పాహి రామ | ఇలవంశ రామ రామ |
| పరతత్వ రామ | పరిపూర్ణ రామ | పరమాత్మ రామ రామ |
| నా ఆత్మ రామ | నా దైవ రామ | నళిన దళేక్షణ రామ |
| కళ్యాణ రామ | కాకుత్స రామ | కైవల్య రామ రామ |
| శరణంటి రామ | కడతేర్చు రామ | దైవశిఖామణి రామ |

-------

14

ఉపేక్షించకు రామ

నన్ను ఊరడించుమా రామ

ఉలుకు పలుకు లేకుంటే

ఎటు  పోదునురా రామ

నాకేగతిరా శ్రీ రామ ॥ఉపేంక్షిం ॥

కామ, క్రోధ, లోభ, మోహముల

చేతజిక్కితిగ రామ

మంచియన్నది మరచి నేను

వంచకుడైతిని రామ

అతి దుర్బలుడైతిని శ్రీ రామ ॥ఉపేంక్షిం॥

దేహ, ఈతి బాధల ద్రుంచి

కాపాడుమురా రామ

అంతరంగమున చెరగివున్న

కడలిని ఆపర రామా

నన్ను కరుణించుమురా శ్రీ రామ ॥ఉపేంక్షిం॥

క్షమియించుమురా రామా

దయజూడుమురా రామా

శరణాగత  వత్సలుడని తెలిసి

శరణువేడితిగ రామ

ఇక నీవే గతిగా శ్రీ రామ ॥ఉపేంక్షిం॥

--------

15

నీ వెవ్వరో నీ వెక్కడో నీ రూపు రేఖలు ఏమిటో

తెలియలేని అంధుడ స్వామి కరుణతో దరి జేరరా ॥ నీ ॥

మాయ, మోహ జాలమునపడి మరచిపోతిని మర్మము

కనుల తెరిచి చూచుసరికి కరిగిపోయెను జీవితం ॥ నీ ॥

చీకటిలో అలమటించితి చిత్త శుద్ధి లేమితో

చిరు దీపము వెలగించి నాకునుల కాంతి నింపరా ॥ నీ ॥

వయసు మీరెను బుద్ధి పెరగదు  చిత్ర మేమో తెలియదు

దారి తప్పి తిరిగితి చేయూత నిచ్చి కావరా ॥ నీ ॥

కనుల నీరు నిండెను జీవితము బరువాయెను

ప్రేమతో నను బ్రోవరా నా హృదయ వీధిన నిలువరా ॥ నీ ॥

తప్పులు కోకల్లలు క్షమింపుమా నా దైవమా

కడిగెడ నీ పాదముల నా కన్నీటి జలము లందున ॥ నీ ॥

--------

16

నిదురపో నా తండ్రి నిదురపో నాన్న

నిదుర పోతె నీకు మేలు కలిగేను

జోజోజోజో ॥ ని ॥

ఏడుకొండల వాడు ఎత్తుకొని ముద్దాడు

అలుమేలు మంగమ్మ ఆడించి పాలించు

జోజోజోజో ॥ ని ॥

భద్రాచలము వాడు భద్రముగ కాపాడు
సీతమ్మ నీకు తోడు నీడగ నిలుచు

జోజోజోజో ॥ ని ॥

సత్యన్నారాయణుడు చల్లగా దీవించు
వరదరాజ స్వామి వరములనిచ్చు

జోజోజోజో ॥ ని ॥

శ్రీశైల మల్లన్న శ్రేయంబును గూర్చు
కనక దుర్గమ్మ నీ కామితములను దీర్చు

జోజోజోజో ॥ ని ॥

కంచి కామాక్షమ్మ కష్టముల దీర్చు
సింహాచలేశ్వరడు చింతల దీర్చు

జోజోజోజో ॥ ని ॥

శ్రీ రంగనాథుడు శ్రేయోభిలాషగును
మధుర మీనాక్షమ్మ మురిపించి మరిపించు

జోజోజోజో ॥ ని ॥

బిక్కవోలు వాడు విఘ్నముల తొలగించు
మంగళ గిరివాడు మంగళకారగును

జోజోజోజో ॥ ని ॥

ముక్కోటీ దేవతలు నీ ముద్దు తీర
జోకొట్టి ప్రేమతో జోలపాడేరు

జోజోజోజో ॥ ని ॥

-----------

17

తల్లివో నువు తండ్రివో గరువువో దైవానివో
ఎటుల నిన్ను తెలిసికొందును ఏమని పూజింతును
తెలిసినది నా కొక్కటే స్వామి నీవె "ఓం" కారంబని
ఆత్మతత్వము తెలిసికొన్ని పూర్ణానందుడు నువ్వని ॥ తల్లివో ॥

అగ్ని, గాలి, నింగి, నీరు భూమియు నవ్వేనని
అంధకారము చీల్చివచ్చె వెలుగువు నువ్వేనని
జన్మనిచ్చి బత్రుకు తీర్చె కన్న తల్లివి నువ్వని
పసిడి చిమ్మె పాప నవ్వు తప్పక నీ దేనని ॥ తల్లివో ॥

జగతిలోని జీవమంత నీదె ప్రతిరూపంబని
మనిషిలోని మంచి తనము నీకృప ఫలమేనని
అహంకారపు తెరల క్రింద అణగి వున్నది నువ్వని
కనుల నీరు చిమ్ముదాక సంతసం నువ్వేనని ॥ తల్లివో ॥

ఆకలితో అలమటించె తోటి జీవివి నువ్వని
కరుడు గట్టిన రాతి గుండె కరుగునది నీకేనని
చూడలేని గ్రుడ్డి వానికి కంటిచూపు నువ్వని
కనులకు విందు కూర్చె పూల వన్నెల నువ్వని ॥ తల్లివో ॥

-----------

18

ఏమిరాని వాన్నిరా స్వామి ఏమి తెలియని వాన్నిరా
తెలిసినది నాకొక్కటే స్వామి నీవె శరణా గతియని ॥ ఏమి ॥

తెలిసి చేసితి కొన్ని తప్పులు తెలియక మరియెన్నియో
క్షమియించి నన్ను ఈశ్వర చేయూతనిచ్చి కావరా ॥ ఏమి ॥

గాడి తప్పిన జీవితానికి గతి కుదిరెను నీ కరుణతో
వేడు కొందును ఈశ్వర నను వీడబోకుము ఎన్నడు ॥ ఏమి ॥

నీవు తప్ప లేరు నాకు ఆప్తులు మరి యెవ్వరు
నీకు తప్ప చెప్పలేను మనసులోని మాటలు ॥ ఏమి ॥

నీకు మించిన బంధువు నాకు లేడురా భుమియందున
నీవె నాకు తల్లివి, తండ్రియు గురు దైవము ॥ ఏమి ॥

ఆత్మను అర్పింతును అర్థింతును నా దైవమా
శరణు వేడిన అర్థిని భవ బంధ ముక్తుని చేయరా ॥ ఏమి ॥

--------------

19

ఛీ ఛీ ఏమి జీవనమిది ఏమిటీ బ్రతుకు
ఎందుకోసమె మనస ఈ పరుగులాట ॥ ఛీ ఛీ ॥

కామాంధకారముతో కనుమిన్నుగానక
కండ కావరముతో విర్రవీగితి నాడు
కనుతెరచుసరికి వీగిపోయెను వయసు
కనుగొనగ నిప్పుడు కాలము బరువాయె ॥ ఛీ ఛీ ॥

అహంకారంబను అంధకారములోన
మనుగడ సాగిస్తు అలమటించితి నాడు
నా పరిజ్ఞాన పరిధి తెలిసి నేడు
కరిగి పోయిన దేదో కనుగొంటిని నేడు ॥ ఛీ ఛీ ॥

అన్యుల సొమ్ముకై అత్యాస పడి నేను
పడరాని పాట్ల పాలైతి నాడు
సత్యంబు తెలిసి బరువైన మనసుతో
ఆ పరంధాముని శరణంటి నేడు ॥ ఛీ ఛీ ॥

--------------------

20

చెడు ఎందుకే నీకు మనసా
చెడులోన వున్న చేదెంతో తెలుసా ॥ చెడు ॥

చెడు మాటలు వద్దు
చెడును కనవద్దు
చెడును వినమూ వద్దు
చెడు పనులు చేయ్యొద్దు ॥ చెడు ॥

చెడువలన హాని తప్పదని తెలిసి
చెడువైపు నీవు చూపేవు మొగ్గు
చెడు ముందు నీకు తియ్యగ అనిపించు
తరువాత అది నిన్ను విషమయి కాటేయు ॥ చెడు ॥

మంచి అన్నది నీకు కష్టమని తోచేను
యోచించవే నీవు చెడు తప్ప మరి యేది
తేనె పూసిన కత్తి చెడుబాట అంటే
చెడు వదలి నీవు చెరవే దైవాన్ని ॥ చెడు ॥

-------------

21

కృపతో నను జూడు కేశవ
కరుణతో నను బ్రోవునూ దేవర
భక్తవత్సల భవబంధ మోచక
దీన దయాళో దీనోద్దారక ॥ కృప ॥

పరమ పవిత్రా ప్రేమ స్వరూప
ప్రభో సాయి రాం పతితోద్ధారక ॥ కృప ॥

అనాథ నాథ ఆత్మ స్వరూప
అప్రమేయ అవతార పురుష ॥ కృప ॥

గోవింద గోపాల జగదీశ సర్వేశ
మాధవ మధు సూదన ఈశ్వర పరమేశ్వర ॥ కృప ॥

-------------

22

నను బ్రోవగ రావేరా నా దైవమా
కరుణను నను జూడవేల
కావగ ఇటురావేల ॥ నను ॥

కనువిప్పు గలిగెను
కఠినము కడుతగ్గెను
నే చేసిన తప్పిదముల
క్షమియించు మంటిని గద ॥ నను ॥

అంధఃకార జగతి నుంచి
వెలుగు వైపు నడిపించవా
చేసిన పాపములు పోవ
దారి నాకు చూపించనా ॥ నను ॥

ఎవరిని వేడను
ఏ దారిన పోదును
కనుల నీరు గారెను
హృదయము బరువెక్కెను ॥ నను ॥

దీనుడ నే వేడుకొందు
దరికి ఇంక చేరవేల
అర్థింతును నా స్వామి
నీ ప్రేమ పొందులకై ॥ నను ॥

-------------

23
కన్నులున్న గ్రుడ్డి వాడను
బుద్ధివున్న మంద బుద్ధిని
సర్వ దుర్గుణ సంభూత నేను
ఏమని నే విన్న వింతును ॥ కన్ను ॥

సర్వ సద్గుణ సంభూత నీవు
సకల వేద సార నీవు
ఎంచబోకుమ నాదు తప్పులు
నిలుపుకొనుమ నీదు కీర్తిని ॥ కన్ను ॥

మనసు యేమో మనన కందదు
మంత్రమేమో నోట బట్టదు
ఎటుల నే పూజింతు నిన్ను
ఏ రీతిన మెప్పింతు నిన్ను ॥ కన్ను ॥

నాకు తెలిసినదొకటె మార్గము
అర్పింతునయ్య నన్ను నీకు
నైవేద్యము స్వీకరింపుమ
కరుణతో ఇక నన్ను బ్రోవుమ ॥ కన్ను ॥

---------------

24

శరణువేడువే నీవు మనసా, మనసా
శరణు వేడవే నీవు మనసా, శ్రీ హరుని పాదముల
శరణు వేడవే నీవు మనసా ॥ శరణు ॥

వేద విద్యలకన్న జ్ఞాన క్రతువులకన్న
శరణాగతియె నీకు అన్ని విధముల మిన్న ॥ శరణు ॥

జన్మ జన్మల కర్మ కరుగవలెనన్న
సంచితంబంతయు తరుగవలెనన్న
ఆ పరంధాముని పొందవలెనన్న
ఆత్మార్పణమె నీకు అన్నివిధముల మిన్న ॥ శరణు ॥

కామాన్ని కడద్రొక్కు కర్మ ఫలమును త్యాగు
అహంకారము ద్రుంచు, క్రోధమును వీడు
ఈర్ష్య, ద్వేష, లోభ, మోహములు వదలి
వేగుమా వేంకన్న పాద సన్నిధికి ॥ శరణు ॥

ఇంతకు మించి భక్తి వైరాగ్యం బేది
రూఢియగు మార్గము ఇదిగాక వేరేది
అర్పించు సర్వము నైవేద్యముగ జేసి
చేరుమా సులువుగా శ్రీ హరుని పురము ॥ శరణు ॥

-----------------

25

బాధ పెట్టుట న్యాయమా శ్రీ రామ

భంగపరుచుట న్యాయమా, నన్ను

చేసిన తప్పులు ఒప్పుకుంటిని కదా

ఎందుకు నన్నింక చేబట్టవేల ॥ బాధ ॥

సుఖముల నే నడిగితా శ్రీ రామ సంపదల నే నడిగితా

ధన ధాన్యముల నడిగితా శ్రీ రామ దర్పంబు నే నడిగితా

కోరితిని ఓ రామా నీ పాద సేవను

కోరితిని నా తండ్రి నీ భక్తి రక్తిని ॥ బాధ ॥

కోట్లను నే నడిగితా శ్రీ రామ కోటలు నే నడిగితా

పదవుల నే నడిగితా శ్రీ రామ పరమార్థమును అడిగితా

వేడెద శ్రీ రామ నీ పాద ధూళి

వేడెద నా తండ్రి నీ ప్రేమ భాగ్యము ॥ బాధ ॥

మంత్రంబు నే నడిగితా శ్రీ రామ మహిమల నే కోరితా

యంత్రంబు నే నడిగితా శ్రీ రామ తత్రంబు నే కోరితా

గర్వ భరితంబగు ఈ కాయమును, రామ

నీ పాద సేవకై వంచమంటిని గాని ॥ బాధ ॥

------------

26

అనుమానమును దీర్చుమా శ్రీ రామ

అంధఃకారము ద్రుంచుమా, నా

అజ్ఞానమును బాపుమా ॥ అను ॥

ఆంజనేయుని కాదు భుజముల నిడుకొన

గుహుని నే కాదు గౌతమిని దాటింప

నిను చేరగా కోరు అల్పుడనేను, శ్రీ రామ

ఎపుడు బ్రోతువో నన్ను నవ్వు ॥ అను ॥

భరతుని నే కాదు సర్వ సుఖములు వీడ
లక్ష్మణుని కాదు సేవలు చేయంగ
మామూలు మనిషిని నేను, శ్రీ రామ
ఎటుల చేరుదునయ్య నిన్ను ॥ అను ॥

శబరి నే కాదు వేచి చూడంగ
విభీషుని కాను శరణు వేడంగ
అహంకారంబున్న అంధుడ నేను
శ్రీ రామ,  ఏదారి చూపుదువో నీవు ॥ అను ॥

పక్షీంద్రుని కాను సీతను రక్షింప
ఉడుతను కాదు నాదు భక్తిని జూప
నిలకడ లేని కుటిల మానవుడ
శ్రీ రామ, నిజము తెలుపగ నే వేడెద నిన్ను ॥ అను ॥

----------

27

క్షణ భంగురంబగు ఈ కాయము మీద
ఎందుకే నీకింత మోహంబు మనసా
ఎద్దేవ చేసేరు బుధులు నీ బుద్ధిని
ఎందుకెరగవు నీవు ఈ సత్యము మనసా ॥ క్షణ ॥

కోరికలు గొలుసులై బంధించును నిన్ను
నిజమేదో తెలుసుకొని మసలుకో మనసా
జీవితంలో నీకు సుఖశాంతులు లేక
కష్టాలు ఎందుకు కోరుకొందువే మనసా ॥ క్షణ ॥

దుర్లభంబైన ఈ మానవ జన్మ
వ్యర్థంబు జేయుట పాపమే మనసా
మాధవుని మరచి మర్మంబు మరచి
మాయలో ఎందుకు చిక్కేవు మనసా ॥ క్షణ ॥

అనువైన మార్గము అతి సులభ మార్గము

ఆ పరంధాముని నుతియించవే మనసా

కణ కణము నందు క్షణ కణము యందు

ఆ జగన్నాథుని దర్శించవే మనసా ॥ క్షణ ॥

------------

28

దోబూచులాట ఎందుకుర తండ్రి, నాతో

దొంగలాట నీకు ఏలరా స్వామి

కనుకట్లు నువ్వు విప్పనంత వరకు

నా తరమా నిన్ను కనుగొనుట కృష్ణ ॥ దోబూచు ॥

రాధను నే కాదు "గోపి"ని నేనురా

హృదయ రాణిని కాదు నీ పాద దాసుని

కుచేలునీ కాదు సుచేలునీ నేను

రాగ భోగాలలో గతి తప్పినానురా ॥ దోబూచు ॥

మాలిన్య మెంతో మసిబూసె నా మనసు

ఎంతైన కఠినము కడుగుట దీనిని

నీ దయవుంటె గత జన్మ బంధములు

క్షణములో తీరి తరియించగలేన ॥ దోబూచు ॥

పావనుడివీ నీవు పరమాత్ముడివి నీవు

పామరున్నీ నేను వేడుతున్నాను

కనుకట్లు విప్పి కనులు తెరిపించి

కడదారి దాకా కొలువ నీయుమ నిన్ను ॥ దోబూచు ॥

--------------

29

ఎంత యెదిగిన గాని ఎంత చదివిన గాని

ఎందుకని మారదు నీ తత్వమే మనస

మంచియేదో తెలుసు దారియేదో తెలుసు

పెడదారినెందుకు వెళతావె మనస ॥ ఎంత ॥

పరుల మాటకు నొచ్చి పలు విధాలుగ యెంచి

ప్రతికార ధోరణి మానవే మనస

ప్రేమకు మించిన అస్త్రంబు ఇల లేదు

మానవత మార్గమును యెంచుకో మనస ॥ ఎంత ॥

కష్టాలయందు కన్నీటిలోన

కడతేర్చు వానిని గుర్తించవే మనస

కలిబొల్లి మాటలతో కపట ప్రేమతోటి

కలుగున సౌఖ్యంబు ఇతరులకు మనస ॥ ఎంత ॥

ఇహ పరాలకు నీకు ఒక్కటె వారిధి

అది పరంధాముడని తెలుసుకో మనస

అనుమానము వద్దు అలసత్వము వద్దు

అసలైన సిసలైన సత్యమే ఇది మనస ॥ ఎంత ॥

--------

30

దీనుని దీవించగ దిగితివ స్మృతిపథమున

సిద్ధి బుద్ధి నాయక వినాయక సురనాయక ॥ దీనుని ॥

కాంచితనయ్యా నిన్ను కనుమధ్య కుహరమున

సాయినాథుని సన్నిధి దివ్యమై భాసిల్లగ ॥ దీనుని ॥

చేతిలోన గరికతోటి చిందులు నువు వేయగ

కనుగొనక పోయితి కారణం బేదియో ॥ దీనుని ॥

అలనాడుగాంచితి కనక లింగబును

సాయినాథుడు చిత్రమై ఎదుట నిల్చి ఉండగా

ఈ నాటికి కలిగెనా నా మీద దయ నీకు

భావనలకు అందని బాల రూప గజ ముఖ ॥ దీనుని ॥

మనసులో చెలరేగిన కడలి అలలు అణిగెను
హాయిని అందించెను హృదయవీణ పలికెను
ఎటుల నిన్ను పొగడను పూజించను గణ నాయక
అందుకోను సాష్టాంగము మాట కందని భక్తితో ॥ దీనుని ॥

-------------

31

మన కన్నులతో చూడలేము నిజాన్ని
ఈ బుద్ధితో గృహించలేము సత్యాన్ని
మనసేమో నిలువదు మర్మమెదో తెలియదు
పరమాత్ముని దయలేనిదె జన్మ వృథా తప్పదు ॥ మన ॥

మంచి యన్నది పెంచుకో, మోహమును త్రెంచుకో
మనిషి జన్మ ఎత్తినందుకు గతి తప్పక మసలుకో
చెడు దరిన చేరకు, తప్పటడుగు వేయకు
నిత్యా నిత్యము ఎరిగి నిలకడతో సాగుము ॥ మన ॥

పరమాత్ముని నమ్ముము, పరుల సుఖము కోరుము
పరి పరి విధముల పోయె బుద్ధిని గమనించుము
విశ్వాసము విడువకు, అధికుడనని పొంగకు
ఆత్మావలోకనమె అనువైన మార్గము ॥ మన ॥

కర్మము విడనాడకు, కర్మ ఫలము కోరకు
కష్టములందున కూడ ధర్మమును వదలకు
కోరికలు పెంచకు, కోపమును ద్రుంచుము
తత్వమును తెలిసికొని దైవ సన్నిధి చేరుము ॥ మన ॥

---------

32

ఏ విధముగ తెలుపుదు నీకు నా కృతజ్ఞత
ఏమి రానివాడను ఏమి లేనివాడను
ఉన్నదంత నీదేగ ఏల నిన్ను పూజింతును ॥ ఏ॥

గుడిని నే కట్టించగ రామదాసును కానుగ
పాటలతో కొలవగ  త్యాగరాజును కానుగ
కీర్తనలతో కీర్తించగ అన్నమయ్యను కానుగ ॥ఏ॥

నీపాదములంటగ అహల్యను కానుగ
నిన్నాదరిచేర్చగ గుహుని నే కానుగ
రేగిపండ్లు తినిపించగ శబరి మాతను కానుగ ॥ఏ॥

అటుకులు అర్పించగ కుచేలుని కానుగ
మొరపెట్టి పిలవగ గజ రాజును కానుగ
కనులు పెరికివ్వగ కోయ దొరను కానుగ ॥ఏ॥

అల్పుడ అధముడ భ్రష్టుడ నికృష్టుడ
అయిననేమి స్వామి నీ దయకు నే పాత్రుడ
ఏ విధముగ తెలుపుదు నీకు నా కృతజ్ఞత ॥ఏ॥

-------------

33

సాయినాథ సాయినాథ సాయినాథ సద్గురుం
యోగిరాజ యుగ పురుష భక్త కోటి వందితం
కృపా నిధిం తపో ధనిం సాయినాథ  పాహిమాం
దివ్య తేజ భవ్య మూర్తి పుణ్య చరణ పూజితాం ॥సాయి॥

అజ్ఞానపు అంధఃకారము ద్రుంచుమ ఓ భాస్కర
జనన మరణ  భయములను బాపుమ ఓ దేవర
కలిలో ఆకలి బాధల దీర్చుమ ఓ దయానిధి
కష్ట సుఖాలలోన  తోడు నీడవు ఓ వరద ॥సాయి॥

అంత:రంగాన నిలు కనికరించి ఓ నాథ
అలమటించు నీ భక్తుల ఆదుకొనుమ పరమపిత
ఆరని ధునిగా వెలిగె నా భక్తిని గాంచుమ
అణువు కన్నా అణువునై నిన్ను జేరనీయుమ ॥సాయి॥

నాదు మొర ఆలకించి  నన్ను జేర వచ్చితివా
సాయినాథ  సద్గురు సకల సృష్టి రక్షక
కనులు చెమ్మగిల్లెను మనసు నాట్యమాడెను
గ్రోలి నీ కరుణామృతము శరణాగత వత్సల ॥సాయి॥

------------

34

నను బ్రోవగ వేడుకొందు ఈశ్వరి పరమేశ్వరి
ఆదుకొనుమ దరిచేరి జననీ జగదీశ్వరి ॥ నను॥

నిత్యానిత్యము తెలువగ నిండెను సగకాలము
అహంకార పరిధి తెలియ కరిగెను యవ్వనం ॥నను॥

నీ బిడ్డను వేచివుంటి తల్లీ నీ ప్రేమకై
అక్కున జేర్చి నా జ్ఞానాకలి తీర్చవమ్మ ॥నను॥

అమ్మలగన్న యమ్మ ఏ విధముగ విన్నవింతు
దారితప్పి తిరిగితినని కఠినము బూనకమ్మ ॥నను॥

చీకటి బాట నుంచి చేరవలెను వెలుగు వైపు
చిన్ని చిన్ని అడుగులలో  చేయూత నియ్యవమ్మ ॥నను॥

దీనుని ప్రార్థింతు దీనముగ అర్థింతును
ఆదరించి నా అమ్మ ఆకలి బాధను బాపుమ ॥నను॥

సత్యము తెలిసిన మనసుతో అర్థించెద నీ కృపకై
చిక్కులను విప్పి నా అంతరంగాన నిలు ॥నను॥

-------------

35

కుడిచేతిలో గుండ్రని వెన్నముద్దను బూని
ఎడమ చేతిని తల్లి ధరణిపై ఉంచి
తెలుపుచుంటివ స్వామి భారంబు నీదని
నా బాలగోపాల నా చిన్ని కృష్ణ ॥కుడి॥

కాలిఅందెలు ఘల్లు ఘల్లని మ్రోగ
పసిడి పాదాలతో పరుగిడు నినుజూచి
పులకించె నామది పరవశించెను స్వామి
నా బాలగోపాల నవనీతచోర ॥కుడి॥

నీముద్దు పలుకులు సరిగమలుగతోచ
నీకాలిగజ్జెలు తోడు తాళమువేయ
మాటల కందని భావాలు మది మెదలె
నా బాలగోపాల నా చిన్ని కన్న । ।కుడి॥

కురిపించు నాఇంట నీ ప్రేమ జల్లులు
వెదజల్లు నా ఇంట పారిజాతవనులు
మురిపించి నా మనసు మరిపించు నా వ్యధ
నా బాలగోపాల బవబంధ మోచక ॥కుడి॥

-------------

36

శరణం శరణం సాయి చరణం శిర్డీవాస సాయి చరణం
శరణం శరణం సాయి చరణం  సాయి బాబ చరణం శరణం
సద్గురు సాయి చరణం శరణం సాయినాథ చరణం శరణం
భక్త జన ప్రియ సాయి శరణం భవ సాగర తారక సాయి శరణం ॥శరణం॥

అప్రమేయ సాయి శరణం ఆత్మ స్వరూప సాయి శరణం
ఇంటింటి దైవమ సాయి శరణం ఈశ్వర రూప సాయి శరణం
ఉత్తమ పురుష సాయి శరణం ఊహాతీత సాయి శరణం
ఋషి పుంగవ సాయి శరణం ఋత్విక వందిత సాయి శరణం ॥శరణం॥

కల్పతరువ సాయి శరణం కలియుగ దైవమ సాయి శరణం
గురుర్ బ్రహ్మ సాయి శరణం ఘన గుణ భూషణ సాయి శరణం
చిదానంద సాయి శరణం చిద్విలాస సాయి శరణం
జీవాధార సాయి శరణం జీవన్ముక్త సాయి శరణం ॥శరణం॥

త్రిగుణాతీత సాయి శరణం  త్రాహి జన రక్షక సాయి శరణం
దివ్య పురుష సాయి శరణం దత్తావతార సాయి శరణం
నిర్మల వదన సాయి శరణం నిశ్చల రూప సాయి శరణం
పరమ దయాళు సాయి శరణం పరమ పావన సాయి శరణం ॥శరణం॥

భాస్కర తేజ సాయి శరణం బవబంధ మోచక సాయి శరణం
మానూష రూప సాయి శరణం మాయాతీత సాయి శరణం
యతిస్వరూప సాయి శరణం యోగి రాజ సాయి శరణం
రమ్య చరిత సాయి శరణం రమ్యరూప సాయి శరణం ॥శరణం॥

లీలామనూష సాయి శరణం లోకోద్ధారక సాయి శరణం
వరద ప్రదాత సాయి శరణం వందిత గురు వర సాయి శరణం
శోక నివారక సాయి శరణం శుద్ధతేజ సాయి శరణం
షిర్డీవాస సాయి శరణం షిర్డీ నాయక సాయి శరణం ॥శరణం॥

సత్య స్వరూప సాయి శరణం సాక్షి స్వరూప సాయి శరణం
దు:ఖ నివారక సాయి శరణం ఆనంద వరద సాయి శరణం
హరి హర ప్రియ సాయి శరణం ఆద్యాంత రహిత సాయి శరణం
క్షామ నివారణ సాయి శరణం క్షేమ ప్రదాత సాయి శరణం ॥శరణం॥

--------------

37

గోవింద గోవింద గోవింద బోలో
గోపాల గోపాల గోపాల బోలో
ముకుంద మాధవ గోవింద బోలో
మురళి మనోహర గోపాల బోలో ॥ గోవింద॥

నటరాజ శేఖర గోవింద బోలో
నవనీత చోర గోపాల బోలో
మన్మథకార గోవింద బోలో
మథుర నివాసి గోపాల బోలో ॥గోవింద॥

గీతా చార్య        గోవింద బోలో
గోపిక లోల        గోపాల బోలో
మేఘ శ్యామ      గోవింద బోలో
మృదుల భాషణ గోపాల బోలో                                   ॥గోవింద॥

రాధా మాధవ    గోవింద బోలో
రుక్మిణి వల్లభ    గోపాల బోలో
నంద కుమార   గోవింద బోలో
యశోద తనయ   గోపాల బోలో                                   ॥గోవింద॥

శేష శయన హరి   గోవింద బోలో
శ్రీధర యదువర గోపాల బోలో
నా ఆత్మబంధు    గోవింద బోలో
మమ పాహి క్రిష్ణ  గోపాల బోలో                                   ॥గోవింద॥

------------

38

తోలు తోలు రాసుకొనె
    తోలుబొమ్మలాటలు ఆపి
సత్యమెరిగి మసలవె
    నాలోని మనస                                   ॥తోలు॥

నిప్పులాంటి నిజం తెలుసు
    నిశ్చయముగ ప్రతినబూను
దారితప్పి తిరగనని
    దైవచింతన మరువనని                                   ॥తోలు॥

గతమెప్పుడో జారిపోయె
    రేపు అన్నది నీది కాదు
ఈక్షణంబె శాశ్వతంబు
    అర్పించవలె ఆ తండ్రికి                                   ॥తోలు॥

నీ బాధ నీకు స్వంతము

నీ సౌఖ్యము పరుల కొరకు
నీ నవ్వుతో బ్రతుకు పంచు
నీ మాటతో వెలుగు నింపు ॥తోలు॥

నీ హృదయం ప్రేమమయం
నీ బ్రతుకు పరుల కోరకు
నీ బాట బ్రతుకు బాట
నీ గమ్యం హరి నిలయం ॥తోలు॥

----------

39

శ్రీ వేంకటేశ శ్రీ శ్రీనివాస
హే దీన బంధో ఓ దయా సింధో
కను విప్ప కలిగించి కామమును ద్రుంచి
కరుణతో నన్ను ఏలుకొనరా దేవ ॥శ్రీ॥

కారణంబేదైన కర్మమేదైన
కర్త ఎవరైన ఫలదాత నీవేగ
నీ మాయ మర్మంబు ఎరుగలేనుర స్వామి
శ్రితజనపాల ఓ చిద్విలాస ॥శ్రీ॥

నా వలన నీవు పడుచున్న పాట్లతో
మనసులోని బాధ  కన్నీరుగ్రుయైగార
భరియించుట ఇంక నా తరమ స్వామి
దారి చూపించరా దరిచేయ నీయరా ॥శ్రీ॥

శ్రీ చక్రధారివి చిన్మయ రూపివి
చింతలను దీర్చేటి ఓ తిరుమలేశ
ఆర్త పరాయణ  నామంబు నీకు
సార్ధకంబగునయ్య పాలింప రావయ్య ॥శ్రీ॥

--------------------

40

పాలింపగ రావయ్య పామరుడ నేను

తిరుమల నాథా శ్రీ వేంకటేశ

కనులు తెరిపించిన కోనేటి రాయుడ

కరుణించ రావయ్య కలియుగ దైవమా ॥పాలింప॥

దాసుండ నేనయ్య దయజూడువయ్య

దర్పమును అణగించి దరిచేర నీ వయ్య

దారితప్పిన వాన్ని దీనుడ నేను

దీవించ గోరెద శ్రీ తిరుమలేశ ॥పాలింప॥

జీవుండ నేనయ్య జీవము నీవయ్య

నినువిడిచి నేను బ్రతుకుట సాధ్యమా

దారి చూపిన దేవ శ్రీ శ్రీనివాస

ఏడు కొండలు దిగి ఏలగా రావయ్య ॥పాలింప॥

భక్తుని వేదనకు బదులివ్వవయ్య

వేడు కొందును నిన్ను వేడ్పుల స్వామి

కదలి రావేమయ్య వైకుంఠ వాసా

ఎడబాటు నేనింక భరియింప లేనయ్య ॥పాలింప॥

----------------------

41

వేంకటేశుని హస్తంబిదిగో

శరణు వేడమని తెలుపుచుండెను

తనపాదములే తరియించుటకు

ఏకైక మార్గమని తెలుపు చుండెను ॥వేంక॥

బ్రహ్మకడిగిన బాలుని పాదము

మునులు ఋషులు కొలిచిన పాదము

భవ బంధములు ద్రుంచెడి పాదము

బ్రతుకులు తీర్చు పరమ పాదము ॥వేంక॥

అన్నమయ్యను కాచిన దేముడు
భక్తుల కోర్కెలు తీర్చెడి దేముడు
ఓ యని పిలిచితె పలికెటి దేముడు
తిరుమల వాసుడు వేంకటేశుడు ||వేంక||

పాపపుణ్యముల కతీతంబైన
పరమ పదము శ్రీ తిరుమల క్షేత్రము
ఏడు కొండల వేంకటేశుడే
ఇహ పరములలో ఏకైక దైవము ||వేంక||
--------------------------

42
శ్రీ శ్రీనివాస శ్రీ తిరుమలేశ
కరుణించ వచ్చితివ శ్రీచిద్విలాస ||శ్రీ||

అల్లుడని తెలిసి అనురాగము తోడ
ఆదరించుటకై అరుదెంచితివ స్వామి
ఎటుదీర్చుకొందు నీరుణము నేను
దాసుండ నేనయ్య దాసోహ మిదిగో ||శ్రీ||

కనులముందు మెరసి దారి చూపిన దేవ
ఎటు మరతునయ్య నీ నామ మహిమ
నా ఇంటి వెలుగై నా కంటి చూపై
దారి చూపుమ దేవ శ్రీ వెంకటేశ ||శ్రీ||

కనుకొంటినయ్య నీవే దిక్కని నాకు
కలనైన ఇక నిన్ను మరతునా స్వామి
శరణాగతుని ఇంక కావగా రావయ్య
నా ఇంటి దీపమా నా ప్రాణ నాథా ||శ్రీ||
------

43

ఏడుకొండల వెంకన్న

తీర్చవయ్య నా అనుమానం

తొలగించవయ్య నా అజ్ఞానం ॥ఏడు॥

పరమ భక్తుడగు అన్నమయ్యను

పరిపరి విధముల పరీక్షించితివి

అమాయకుండగు గోకాపరిని

అతిఘోరముగ శపించితివి

నీభక్తులకు తిప్పలు తప్పవ

అమాయకులకు ఆరడి తప్పద ॥ఏడు॥

రామదాసు నీకు గుడికట్టించితె

చెఱసాలలో తోయించితివి

నీ కృపకై తను వేడుకొంటెను

తనాషాకు దర్శన మాయెను

ఏమిటి స్వామి నీ మాయ

విడమరచి చెప్పుమా దీనర్థం ॥ఏడు॥

విరహముతో త్యాగయ్య కుమలగ

దొంగలచే భయపెట్ట జూచితివి

భక్తుని కాచెడు నన్న నెపముతో

దొంగలకాయెను నీ దర్శనము

ఏమిటి స్వామి దీని మర్మం

విడమరచి చెప్పుమా దీనర్థం ॥ఏడు॥

పరమభక్తులనే పరి పరి విధముల

పరీక్షించిన వెంకన్న

అల్పుడనేను బాలుడ నేను

ఏమితెలియని అహంకారిని

కనుకరించి నను కాపాడుమయ

కరుణాదృష్టిని సారించవయ ॥ఏడు॥

44

దాసుడ నేనుర తండ్రి

దయజూడగ రారా స్వామి

దిక్కుతోచక వున్నవాన్ని

దారిజూపగ రారా దేవా

నన్ను దరి జేర్చగ రారా నాథా ॥దీనుడ॥

జ్ఞాన యోగిని నేను కాదు

కర్మ యోగిని కానే కాదు

కనులకు గంతలు కట్టు కున్నట్టి

అంధుని నేనురా స్వామి

జన్మాంధుని నేనురా దేవ ॥దీనుడ॥

భక్తునిగానుగ నేను

దాతన కూడ కాను

సంసార సుడులలో చిక్కు కున్నట్టి

నావను నేనురా స్వామి

నీ ఉనికి మరచినవాన్ని ॥దీనుడ॥

చేసిన తప్పులు తెలుసు కొంటిగద

నీ దారిన నే నడచుచుంటిగద

మోహ పాశములు మొండికేశినవి

కాపాడగ రారా స్వామి

కడతేర్చగ రారా తండ్రి ॥దీనుడ॥

-------

45

జన్మ జన్మల పుణ్య ఫలమెమో గాని

ఈ జన్మలో నిను సేవింప నెంచితి

కరుణించి గావుమా కలియుగ దైవమా

చిన్మయరూప శ్రీ వేంకటేశ ॥జన్మ॥

భావమున్నది గాని శాస్త్ర జ్ఞానము లేదు

భక్తి ఉన్నది గాని పరిపక్వత లేదు

మనసు ఉన్నది గాని మాలిన్యమైపోయె
ఎటు చేరుకొందు నీ పాదసన్నిధి ||జన్మ||

ఎటుల సేవించాలో తెలియని మూఢుడ
ఏరీతిన నిన్ను మెప్పింతు స్వామి
రగులుతున్న భక్తి ఆరనీయకు స్వామి
దిగివచ్చి నన్ను ఆదుకొనుమా తండ్రి ||జన్మ||

తెలియజెప్పర దేవ నిను జేరు మార్గము
తోడు నీడగ నిలచి నడిపించవయ్యా
నిను నమ్మినా వాన్ని నీ పాదదాసుని
నీ దయ లేనిదే నిను జేరగలనా ||జన్మ||

------------------

46

పాహిమాం పాహిమాం పాహిమాం
పద్మావతీ రమణ పాహిమాం
రక్షమాం రక్షమాం రక్షమాం
లోక సంరక్షక రక్షమాం ||పాహిమాం||

ఏడుకొండలమీద వెలసిన దేవ
ఏలుకొనగా రావ ఎడబాటు లేక
ఆది అంతము లేని అఖిలాండ నాయక
ఆదుకొనగా రావ అరమరిక లేక ||పాహిమాం|

సంసారమను ఈ చిట్టడవిలోన
చిక్కుకుంటిని నాకు తోడెవ్వరు లేక
కడు దుర్గమంబైన ఈ అడవిలోన
చేమూతనిచ్చి నను చేరనీయవ ||పాహిమాం||

కనుపించునది మాయ కనరానదీ మాయ
నిజమేదో తెలియని సగటు మానవుడ
నీ దయ వుంటేను నిజమేదో ఎఱిగి
నీ పాద సన్నిధికి నే జేరలేనా ॥పాహిమాం॥

-------------------------

47

దివ్య మంగళ రూప దేవ
తిరుమలనాథా వేంకటేశ
ఆశ్రిత జన పరిపాలన దక్షిత
అందుకొనుమ నా ఆరతులు
అందించవయ్యా నీ దీవనలు ॥దివ్య॥

మోహాంధకారము ద్రుంచెడి దేవ
మోహన రూప  పరమేశ
ముల్లోకములను ఏలెడి దేవ
అందుకొనుమ నా ఆరతులు
అందించవయ్యా నీ దీవనలు ॥దివ్య॥

వడ్డి కాసుల  వేంకటేశ్వర
వాంఛిత  వరములనొసగెడి దేవ
కలియుగ దైవమ కరుణా సాగర
అందుకొనుమ నా ఆరతులు
అందించవయ్యా నీదీవనలు ॥దివ్య॥

భూలోక వైకుంఠ పురనాథ  దేవ
ఏడుకొండల వేంకట రమణ
ఆర్త పరాయణ అవనీ నాథ
అందుకొనుమ నా ఆరతులు
అందించవయ్యా నీ దీవనలు ॥దివ్య॥

------------------

48

కొండలలో వెలసిన దేముడు

కొండంతటి దేముడు

కోరిన వరాలను ఇచ్చి  కాచేటి దేవుడు ॥కొండలలో॥

కన్నులకు కనిపించిని దేముడు

కొలవమని చెప్పిన దేముడు

కష్ట సుఖాలనుంచి కడతేర్చు దేముడు ॥కొండలలో॥

నింగి నేల నంటిన దేముడు

నా లోన ఉన్న దేముడు

నాల్గు దిక్కుల యందు నడయాడు దేముడు ॥కొండలలో॥

బ్రతుకులను తీర్చెడి దేముడు

బ్రహ్మము తానైన దేముడు

బహ్మాండ మంతట నిండి ఉన్న దేముడు ॥కొండలలో॥

సిరులను ఇచ్చు దేముడు

శ్రీ సతికి పతీ దేముడు

చిక్కులన్నీ విప్పి భక్తుల చివరిదాక కాచు దేముడు ॥కొండలలో॥

నగు మోముల దేముడు

నేను నమ్ముకున్న దేముడు

నా ఇంట ఇలవేలుపు యైన వేంకటాద్రి దేముడు ॥కొండలలో॥

------------------------------

49

భవ బంధ ముల ద్రుంచెడి పాదము

భవ సాగరమును దాటించెడి పాదము

భక్తులందరికి  ప్రీతికరమైన

పరమ పదము ఈ పాదము ॥భవ॥

దిశ దేశల వ్యాపించెడి పాదము
దివ్య ధామమై భాసిల్లెడు పాదము
దీనులు ధనికుల బేధములేక
ముక్తి నొసగు ఈ పాదము ॥భవ॥

పరమ యోగులు పూజించెడి పాదము
సకల జగత్తును పాలించెడి పాదము
పురుషోత్తముడగు వేంకటేశుని
పుణ్యపు రాసి ఈ పాదము ॥భవ॥

ఆర్తుల పాలిటి అమృత పాదము
అవనీ మాతను కాచెడు పాదము
అంధులనైన, యోగులనైన
ఆదరించు ఈ పాదము ॥భవ॥

మోక్ష కాములకు ముక్తి నొసగును
అర్థార్తులకు అర్థము నొసగును
ఏది కోరితే అదియ నొసగెడి
కామధేను ఈ పాదము ॥భవ॥

------------------------

50

ప్రేమయేరా జీవితంలో పెన్నిధి ఈ జగతిలో
ప్రేమయేరా ప్రతి జీవికి ఆలంబన అడుగడుగున
ప్రేమయేరా మానవుని  మనుగడకు ఆధారము
ప్రేమ లేనిదే సృష్టి లేదు తెలుసుకోరా సత్యము ॥ప్రేమ॥

కష్టాలలో వెన్నంటి కాచెడి వింత మంత్రము ప్రేమరా
ఎంత పంచిన తరగక నిలవుండు (గుప్త) ధనమే ప్రేమరా
కలియుగాన కరువైన పెన్నిధి ప్రేమయేరా మానవా
పరుల మంచికై పాటు పడుటయే ప్రేమలో పరమార్థము ॥ప్రేమ॥

ప్రేమ ఉండిన లేని ధనము లేదుర భువి యందున
ప్రేమ నిండిన మనసుతో  సరితూగు ధనము ఏదిరా
ప్రేమయే ఏకైక  సాధన మానవాళి ప్రగతికి
అన్నీ వుండి  ప్రేమ లేనిచో ఏమియు లేనటులనే ॥ప్రేమ॥

ప్రేమ లేని ప్రవచనేల, ప్రేమ లేని ప్రసంగమేల
ప్రేమయే అతి సులభ మార్గము భగవంతుని దర్శించగ
నిష్కలంబైన ప్రేమ బంధించును భగవంతుని
ప్రేమయేరా భగవంతుని ప్రతి రూపము నీయందున ॥ప్రేమ॥

-----------------------

51

ఎన్ని జన్మలనైన ఎత్తెదను వెంకన్న
నీ అండ నా వెంట ఉండునని అంటె
నీ సన్నిధిని చేరి నిను నేను చూడాలి
నిత్యము నీ సేవ మరువక సాగాలి ॥ఎన్ని॥

నీ రూపు వర్ణించి, నీ లీలలను పాడి
నీ ప్రేమను నేను పదిమందికి పంచి
నీవు తప్ప వేరు దిక్కు లేదని తెల్పి
నిను చేరు మార్గము విడమరచి చెప్పుటకై ॥ఎన్ని॥

కఠినాత్ముడైన, కడుదుర్బలుండైన
పుణ్యాత్ముడైన, పరమ భక్తుండైన
నీదృష్టియందు అందరు ఒక్కటను
సత్యమును మరల చెప్పవలెనంటె ॥ఎన్ని॥

లేకున్న స్వామి.........................
ఈ జన్మను ఇంక చివరి జన్మను చేయి
నిను చేరు మార్గము సుగమము చేయి
నీ తేజమును జూపి, కన్నుల పారవిప్పి
నీ దివ్య పాదాల నను జేరనియ్యి ॥ఎన్ని॥

-------------

52.

భవసాగరమును దాటించగల
ఏకైక సాధన నీవె కదా, రామా
మనసా వాచా కర్మల మ్రొక్కెద
నీ చరణముల శ్రీ రమణా ॥ భవ॥

బ్రోచితి నీవు ముందెందరినో
నను బ్రోచుట నీకు కాని పనా
భక్తి జ్ఞాన వైరాగ్యము లందున
సరితూగవయ్య నీ భక్తులను ॥ భవ॥

చిన చిన భక్తి ధ్యానము లందున
సాగుచుంటిని నిను దర్శించగ
నా తరమా స్వామి అధిగ మించను
భవబంధముల నీ కృప లేనిదే ॥ భవ॥

కారణ జన్ముని కానుగనేను
వెద విజ్ఞాన సంపన్నుని కాను
గురు చరణంబుల సేవను ఎరుగని
అనామకుండను నీ భక్తుడను ॥ భవ॥

-------

53

నంద నందన నంద గోపాల
యశోద నందన ముద్దుగోపాల
“గోపి” పూజిత బాల గోపాల
గోపికలలో ప్రేమ గోపాల
రాధా మాధవ విరహ గోపాల
నవనీతచోర చిలిపి గోపాల
మురళి మనోహర రాగ గోపాల
కాళీయ మర్దన నాట్య గోపాల
గోవర్ధన గిరిధారి దేవ గోపాల
కంస మర్దన ఉగ్ర గోపాల

కుచేల మిత్రమ స్నేహ గోపాల
ద్రౌపది రక్షక గోవింద గోపాల
పాండవ ప్రియతమ శిష్ట గోపాల
రాయభారి చతుర గోపాల
అర్జున సారథి దమన గోపాల
గీతాచార్య జగత్ గురు గోపాల
చక్రధారి దివ్య గోపాల
విశ్వరూప విష్ణు గోపాల
విదురోద్ధారక భక్త గోపాల
ఉద్ధవ మానస తత్వ గోపాల
మథుర నివాసి మధుర గోపాల
అనాధరక్షక రక్ష గోపాల
ఆపత్ బాంధవ దైవ గోపాల
శరణాగత వత్సల శరణు గోపాల
సర్వార్పణమస్తు ఆనంద గోపాల
పాహి పాహి పాహి శ్రీ కృష్ణ పాహిమాం
-----------

54
శ్రావణ మాసాన శుక్రవారము నాడు
శుభ సూచకంబుగ నను బ్రోవ వచ్చితివ
శ్రీరామ చంద్రుడు త్యాగరాజును యేల
నడచి వచ్చిన రీతి పాలింప వచ్చితివ ॥శ్రావణ॥

అహంకారినని తెలిసి అంధుడని యెంచి
నీ సన్నిధికి నేను రాలేదని యెఱిగి
కోపంబు పూనక ప్రేమతో అలరింప
అక్షతలతో నన్ను దీవించ వచ్చితివ ॥శ్రావణ॥

కన్నవారిని కన్న నా కన్న తండ్రి
నా కనులు తెరిపింప కదలి వచ్చితివా
తెలిసి కొంటినయ్య నీ అంతరంగము
వందనాలందుకో వడ్డి కాసుల వాడ ॥శ్రావణ॥

ఏ రీతి మెప్పింతు ఏమని స్తుతియింతు
పద్మావతీ రమణ నా పరంధామ
ప్రతి ఏడు నిన్ను దర్శించు బాగ్యము
వరమియ్యరా తండ్రి శ్రీ వేంకటేశ ॥శ్రావణ॥

-------

55

చంచలమైనది మనసురా
కోరకలై కారణంబురా
అదుపులో పెట్టితె ఆనందమురా
సాధన ఒక్కటి మార్గమురా ॥చంచల॥

చేతికి చిక్కని పిట్ట మనసురా
చెబితె వినని మొండి ఘటమురా
చేయర దీనిని మచ్చిక నరుడా
అభ్యాసంబె కూసు విద్యరా ॥చంచల॥

దిన దిన గండము జీవితంబురా
ఆయువు తరుగును ప్రతిక్షణంబురా
సత్యమిదేను మరువకు నరుడా
ఆపై ఏడ్చిన లాభమేమిరా ॥చంచల॥

వట్టి మాటలు కట్టి పెట్టరా
గట్టి మేలునే తలపెట్టుమురా
చావు పుట్టకల వలయము వదలర
వేంకన్న పాదములె ముక్తి నొసగురా ॥చంచల॥

-------------

56

అణువణువున నువున్నావని తెలుసు
నా లోని జీవము నువ్వని తెలుసు
అయినా నిన్ను చూడలేనుగ
అహంకారము కళ్ళుగప్పెగ ॥అణువు॥

నువ్వు లేనిదే సృష్టి లేదుగ
నీ రూపంబె ప్రతి జీవముగ
అయినా స్వామి ఎందుకు వికారము
ఎటు తీర్చెదవో నా అనుమానము ॥అణువు॥

చదివిన నేను ఏమి లాభము
కార్యాచరణము కడకు శూన్యము
నీ దయలేనిదె నిలువ లేనురా
నీ పరీక్షలో గెలువ లేనురా ॥అణువు॥

సంసార బంధము భారం బాయెను
కోపము పూర్తిగ అణగక పోయెను
మనసుకు నిలకడ లేక పోయెను
ఎటుల బ్రోతువో ఈ కుమతిని నువ్వు ॥అణువు॥

ఏది సత్యమో ఏది నిత్యమో
తెలిసి కొనినచో లాభ మేమిరా
అసలు ఎరుగవలె నిన్నే స్వామి
నాలో వున్న వేంకటేశ్వర ॥అణువు॥
-----------
57
నిలకడలేని మనసురా
నివుర గప్పిన నిప్పురా
అదుపులో దానిని పెట్టకపోతె
నిలువున నిన్ను దహించునరా ॥నిలకడ॥

అజ్ఞానంబె ఇంధనంబురా
అహంకారమె దానికి సమిధరా
సత్యాసత్యము తెలియకపోతె
చచ్చుట పుట్టుట తప్పదురా ॥నిలకడ॥

అడుగడున అడ్డంకులురా
తెలివిగ దానిని దాటవలెనురా
భగవంతునిపై భారము వేయరా
బంధములన్ని విడి పోవునురా ॥నిలకడ॥

చిరు దీపమును వెలిగించుమురా
సన్మార్గమను చమురు లేయరా
అఖండ జ్యోతిగ వెలుగొందునురా
వేంకటేశుని దయ నీ కుంటె ॥నిలకడ॥

-------------

58

ఊగగా రావయ్య ఉయ్యాల
మా ఇంట (వెలసిన) మా చిన్న కృష్ణయ్య ॥ఊగగా॥

ఊగితివి ఉయ్యాల బృందావనంలోన
ఊగితివి నువ్వు వ్రేపల్లెలోన
ఊగితివి నువ్వు గొల్లభామల గూడి
ఊగగా రామయ్య మా ఇంట గూడ ॥ఊగగా॥

ఊగితివి రాధమ్మ అంతరంగాన
ఊగితివి  గోపికల హృదయాలలోన
ఊగితివి యమునమ్మ బడిలోన నువ్వు
ఊగగా రామయ్య మా ఊహలందు ॥ఊగగా॥

శారీర కంబైన భోగభాగ్యాలకై
ఊగులాడెనయ్య నా మనసు ఎల్లప్పుడు
ఊగులాడని కృష్ణ నా మనసు నీ కొరకు
క్రిష్ణాష్ఠమి నాడు నా చిన్నికృష్ణ ॥ఊగగా॥

----------

59

ఏడుకొండల వేంకటేశుని
దివ్య నామము పలుకవె మనసా
అండ పిండ బ్రహ్మాండ నాయకుడు
ముల్లోకాలకు మూల పురుషుడగు ॥ఏడు॥

ప్రేమతో పిలువు భక్తితో కొలువు
జన్మ జన్మల కర్మము ద్రుంచు
అశాశ్వతంబగు దేహము వదలి
శాశ్వతమైన బ్రహ్మము కొరకు ।ఏడు॥

అన్నిటికన్న అతి సుఖమైనది
ఆత్మానందమె తెలుసుకో మనసా
కలిమి లేములలో కష్ట సుఖాలలో
వదలక మరువక పలుకవె మనసా ॥ఏడు॥

మహిమ గలదియు మధురమైనది
భవసాగము దాటించునది
దేవా భ్రాంతి భ్రమలను వదలి
మూల తత్వము ఎరుగుట కొరకై ।ఏడు॥

--------

60

నీ పాదములనె నే నెర నమ్మితి
తిరుమల నాథా శ్రీ వేంకటేశ
కనులగాంచితి కరముల మ్రొక్కితి
కడు దీనముగా ప్రార్థింతునయా ॥నీ॥

ఆత్మస్తుతియె ఆనందమయా
పరనిందయె నాకు పరమార్థమయా
మాయలో మునిగితి మతి చెడి నేను
ఎటుల బ్రోచెదవో ఏ విధి గాంతువో ॥నీ॥

సుఖములలోన నిను నే తలవను
కష్టములోన నిను నే మరువను
కష్టములిమ్మా కడ తేర్చుటకై
కర్మ ఫలంబును కరుగనీయుమా ॥నీ॥

పొట్ట కూటికై చదువులు చదివిన
ఏమి లాభము నిను చేర గలనా
నీ దయవుంటె క్షణములో చదవన
భక్త వత్సల శ్రీ వేంకటేశ్వర ॥నీ॥

---------

61

వదలను వదలను వదలను
నీ పాదములను వదలను
నను బ్రోచు వరకు
నిను గాంచు వరకు
నువు నా ఎదురుగ రానంత వరకు ॥వదలను॥

విడువను విడువను విడువను
నీ ధ్యానము నే విడువను
కరుణించ వరకు
కడతేర్చు వరకు
నాలోన వున్న నిను గాంచు వరకు ॥వదలను॥

మరువను మరువను మరువను
నా నీమము నే మరువను
శ్వాసున్న వరకు
జీవించు వరుకు
నీ దివ్య సన్నిధి నే జేరువరకు ॥వదలను॥

మానను మానను మానను

నీ పాటలను మానను

నీ పొందు కోరకు

నిను పొందు వరకు

నీ ప్రేమలోన నే మునుగు వరకు ॥వదలను॥

కదలను కదలను కదలను

నీ నుండి నేను కదలను

దీవించు వరు దయజూచు వరకు

నీవు నేను ఏకమగు వరకు ॥వదలను॥

-------

62

గజముఖ వదన గౌరీ నందన

పాహి గణాధిప నమో నమో

మూషిక వాహన మోదక క్రియ

మోహన రూప నమో నమో

పురజన వందిత పరమ పావన

పాప వినాశక నమో నమో

వేద విశారద విఘ్న నాయక

పాహి వినాయక నమో నమో

అగణిత గుణగణ ఆద్యాంత రహిత

ఆపత్ బాంధవ నమో నమో

శుక్లాంబరధర షణ్ముఖ సోదర

శుభకర గణపతి నమో నమో

ప్రసన్న వదన పాహి దయాలో

శంకర ప్రియతమ నమో నమో

మునిజన వందిత మదినిలు సర్వద

శ్రీ గణనాథ నమో నమో

--------

63

ఉద్ధరించ రావా నన్ను ద్ధరించ రావా

తిరుమల నాథా శ్రీ వేంకటేశ ॥ఉద్ధ॥

చెడుగుణములనెడు రాబందులకు

చేతజిక్కితిని చిరుప్రాయంబునె

చేరదీసి నను చిక్కులు విప్పి

చేర నీయవా నీ పద సన్నిధి ॥ఉద్ధ॥

అభయ హస్తుడవు ఆది దేవుడవు

రాతిని నాతిగ చేసిన ఘనుడవు

ఉడుతను సైతము ఉద్దరించితివి

నన్ను బ్రోచుటకు ఏలరా జాగు ॥ఉద్ధ॥

నిలకడలేని మనసున నీవు

వచ్చి చేరితివి వరద మూర్తిగా

ఆదుకొనుము ఇక ఆపత్ బాంధవా

అరమరిక లేక ఈ అల్పుడను ॥ఉద్ధ॥

--------

64

అర్పించగ ఏమున్నది నా దగ్గర నీకు స్వామి

కనిపించనంతవరకు కన్నీటి ధార తప్ప

భక్తి ఫలింపగ భవ బంధము ద్రుంచగ

ఎంత కాలము వేచి చూడ శ్రీ వేంకట రమణ ॥అర్పించగ॥

గట్టి పడని నాదు భక్తి నీ పాద దాసుని

అన్నమయ్య చూపిన బాటలోన నడవని

భరియింతును నీ కొరకు ఎంతటి కష్టములనైన

ఆదుకొనుమ వేంకటేశ చేయూత నిచ్చినన్ను ॥అర్పించగ॥

ఆరనీయకు నా మదిలో నీ కవితాగానము
ఆరనీయకు నా కన్నుల కన్నీటి ధారల
కడుగనీయి నీ పదముల కన్నీటి జలముల
గతజన్మ పాపపు కర్మములు ఇక కరుగగ ॥అర్పించగ॥

సర్వము నీ మయమై గోచరించునప్పుడు
నాదంటు ఏమున్నది సకలము నీది తప్ప
ఈ మర్మము మది బట్టున నీ దయలేనిదే
బ్రహ్మోత్సవ పరబ్రహ్మ శ్రీ వేంకటనాథ ॥అర్పించగ॥
------------
65
క్షేత్రములు దర్శింప లాభమేమిటి తండ్రి
నా అంతరంగాన దర్శింప లేకుంటి
పుణ్యతీర్థాలలో మునిగిన ఫలమేమి
మనసులోని మట్టి కడుగ లేకుంటి ॥క్షేత్రములు॥

చేసితి ధర్మాలు ఫలితము శూన్యము
నిష్కామ కార్యము చేయలేకుంటి
వ్రతములు నోములు నోచిన ఫలమేమి
చిత్తశుద్ధితో నేను చేయలేకుంటి ॥క్షేత్రములు॥

దానాలు ఒసగిన లాభమేమిటి తండ్రి
ప్రతిఫలాపేక్షను నేను వీడకపోయితి
గ్రంధాలు చదివిన ఫలమేమి స్వామి
కామ క్రోధాలకు బానిసై ఉంటే ॥క్షేత్రములు॥

నిరతము నీ నామ స్మరణయే చాలయ్య
ఆనందనిలయ ఆపద మ్రొక్కుల వాడ
అన్నమయ్య మాట నిండు వరాల మూట
భావ బాహ్యములందు తిరుగులేని బాట ॥క్షేత్రములు॥
----------

66

తీరనీ దాహముతో తపియించు చుంటిని
తీర్చగా రావయ్య శ్రీ తిరుమలేశ
ఎంత తాగిన గాని తీరని దాహమిది
తరియించు టొక్కటే సరియైన తీర్వయ్య ॥తీరని॥

తరగనీ స్వామి ప్రాపంచికపు మాయ
తెగటార్చు స్వామి నాలోని తిమిరంబు
తేటతెల్లము చేయి నాలోని తప్పులు
తగినంతగ దండించు తరుగని కర్మంబు ॥తీరని॥

తెలిసీ తెలియని అహంకారిని నేను
త్రెంపుమా నాలోని తరగని కోరికలు
తీయుమా నాలోని తామసపు మాయ
ధన్యమగు ఈ జన్మ నీ పాద సన్నిధిలో ॥తీరని॥

తరియంచనీ తండ్రి నీ నామ మహిమతో
తగినంతగా నన్ను స్తుతియించనీ నిన్ను
తండ్రివీ నీవు తనయుని నేను
తీర్చగ లేనయ్య నీ ఋణము నేను ॥తీరని॥

----------

67

కనిపించు జగము కడుసత్య, దూరము
కనిపించకున్నను నీ ఉనికి సత్యము
నీ దయ లేనిదే ఈ నిజము తెలియున
కరుణించి బ్రోవుమా శ్రీ వేంకటేశ ॥కనిపించు॥

కోరికలు హెచ్చెను కర్మము పెరిగెను
కాలము కరిగెను మర్మము తరిగెను
కలలాగా జీవితము చెదరక ముందె
దరిచేరనీయుమా నే కొలుచు దైవమా ॥కనిపించు॥

చిక్కులను విడదీయు చిద్విలాస మూర్తి
చీకటిని తొలగించి వెలుగు అందించవా
లోలోన దాగున్న లోపాలనూ దిద్ది
నన్ను పాలింపరా లోకేశ ఈశ ॥కనిపించు॥

నిజ నిజాలను తెలుప నిను వేడుకొందును
నిశ్చల భక్తికై నిను నేను గొలుతును
నీల మేఘ శ్యామ అఖిలాండ పాలక
ఏడు కొండలపైన కొలువైన దైవమా ॥కనిపించు॥
---------
68
ఏడుకొండల వేంకన్న
నే వేడుకొందును నిన్నెపుడు
విరహ తాపమున వేగుచుంటిని రా
వేడుక మీరగ బ్రోవగ రారా ॥ఏడు॥

కడు ప్రియమైనది నీ నామ స్మరణము
కలుషములన్ని కడిగివేయును
కోరికలతో నే వేగుచుంటిర
కూరిమి కలుగగ తీర్చగ రారా ॥ఏడు॥

దీనుని ధీరుని సమముగా కాచె
దైవము నీవేగ శ్రీ వేంకటేశ్వర
దుర్గంబైన మార్గంబు నాదిరా
చేయూత నీవ్వగ వడి వడి రారా ॥ఏడు॥

జీవము నీవె జీవుడ నీవె
ఈ జీవితానికి అర్ధము నీవె
జీవచ్ఛవముగ మిగులక ముందె
జీవము పోసి బ్రోవగ రారా ॥ఏడు॥
---------

69

భజరే మనసా గురుచరణం

భవసాగర పారక తరణం

మాయా మోహ తిమిర హరం

కరుణా సాగర క్రిపావరం ॥భజరే॥

బుద్ధి వివర్ధక సులభ పథం

బంధ విముక్త పరమ పదం

అరుణారుణ కాంతి ధునిం

ఆర్త జనావన అమర నిధిం ॥భజరే॥

సకల దుఃఖ తరుణోపాయం

మనసఃక్లేష దురిత నివారం

కామ ధేనవే సాయి కల్పతరుం

ఆనందనిలయ అమృత ఝురిం ॥భజరే॥

వేదశాస్త్ర సలలిత సారం

సాధు జనావన తీర్థ విహారం

బ్రహ్మ విష్ణు మహేశ్వర నిలయం

సాయి గురుపాద కమల ద్వయం ॥భజరే॥

---------

70

పొగడగ నా తరమా

నిన్ను పొగడగ నాతరమా

త్రిభువన పాలా దేవాధి దేవ

తిరుమల వాసా శ్రీ వేంకటేశ

స్వామి, నిన్ను ॥పొగడగ॥

అండపిండ బ్రహ్మాండ మంతను

నోటిలోన చూపిన ఘనుడవు

మూడడుగులలో ముల్లోకాలను

కొసనంటు దాక కొలచిన వటుడవు

స్వామి, నిన్ను ॥పొగడగ॥

రాతిని నాతిగ చేసిన వాడవు

గీతామృతమును పంచిన వాడవు

కొండల కోనల వెలసిన వాడవు

అన్నమయ్యను బ్రోచిన వాడవు

స్వామి, నిన్ను ॥పొగడగ॥

ఆది మధ్య,అంత రహితుడవు

అణువణువులలో అమరిన వాడవు

నాలుగు దిక్కుల ముల్లోకాలలో

నిండిన నిన్ను ఏ విధి పొగడను

స్వామి, నిన్ను ॥పొగడగ॥

----------

71

కని పెంచి పెద్ద చేసిన తల్లి దండ్రులు నీవే
కష్ట సుఖాలలో తోడు నీడవై వెంట నడిచినది నీవే
బాల్య మందున తోటి బాలు నిగ ఆటలాడినది నీవే
యవ్వన మందున జీవిత భాగిగ చెంత చేరినది నీవే ॥కనిపెంచి॥

విద్యాబుద్ధులు నేర్పి విలువ పెంచినది నీవే
వినయ విధేయతలు గరిపి మనసు మలచినది నీవే
మనుగడకు చేయూతను ఇచ్చి మనిషి చేసినది నీవే
కనుల పొరలను కరిగించి కనిపింప జేసినది నీవే ॥కనిపెంచి॥

విజ్ఞత నిచ్చి భక్తిని పెంచిన గురువు దైవము నీవే
కోరిన కోర్కెలు తీర్చెడి కామధేనువు నీవే
భవ బంధములను ద్రుంచెడి దివ్యౌషధము నీవే
రాతిని మనిషిగ మలచే అమర శిల్పివి నీవే ॥కనిపెంచి॥

ఇంటి వేల్పుగ కంటి వెలుగువై దారి చూపినది నీవే
భక్తుల పాలిటి కల్పవృక్షమై కాచి బ్రోచెడిది నీవే
ఏడు కొండలపై వెలసిన శ్రీ వేంకటేశ్వరుడవు నీవే
వేడు కొందును నన్ను బ్రోవుమని నిన్నే ॥కనిపెంచి॥

---------

72

తప్పు మాటలాడితిన
    తెరతొలగించవేమి
తలనీలాలర్పింతును
    తండ్రి శ్రీ వేంకటేశ ॥తప్పు॥

కలుషము హరియించవయ్యా
    నా మదిని కడుగవయ్యా
అన్య ఆలోచనలు మాని
    నీ నామమె జపియించగ ॥తప్పు॥

నీదు పాదముల జేరనెంచి
    మార్గమొకటి జూపమంటి
మనసు నిండ ప్రేమ నింపి
    తోటి వారల పంచ నెంచి ॥తప్పు॥

తలపులలో నీ నామమె
    ఎడతెగక నిలుపమంటి
కంటిలోన నీ రూపము
    కరుగకుండ కాయమంటి ॥తప్పు॥

ఈ జన్మ సఫలతకై
జోలె చాచి వేడుచుంటి
సకల సృష్టి పాలక
సాధు జన రక్షక ॥తప్పు॥

------------

73

నమ్మితి నిన్నే నా మదియందున
నరహరి మురహరి వేంకట రమణా
నా కంటి వెలుగా నా ఇంటి దీపమా
బ్రోవగ రారా వరద వేల్పుల తండ్రి ॥నమ్మితి॥

అఖిలాండ నాయక ఆది పరాశక్తి
తండ్రియు తల్లియు నీవె కాదా
నా తరమా స్వామి నిన్ను మెప్పించుట
శేషాద్రి వాసా శ్రీ వెంకటేశ ॥నమ్మితి॥

ఋణాను బంధము ద్రుంచెడి దేవర
ఋజు మార్గమున నన్ను నడిపించగ రార
మాయాతీత మంగళమూర్తి
మదినిలు సర్వద మా ఇంటి దైవమా ॥నమ్మితి॥

కోరిన కోర్కెలు దీర్చెడి తండ్రి
కరి చెర విడువగ బ్రోచిన దేవర
సంసారంబను మకరము బట్టెను
విడిపించమని నిన్ను మ్రొక్కెద శ్రీధర ॥నమ్మితి॥

----------

74

వేడుకొందును స్వామి నిరతము నిన్నే
వేదాతీత వరద వేంకట రమణ
అజ్ఞాణమను నా అంధఃకారమును
అడుగంట ద్రుంచర అఖిలాండ నాయక ॥వేడు॥

జీవితంబను ఈ నాటకమందున
నిరతము నిన్నే స్మరియింప నెంచితి
కంటిలో వెలుగై మనసులో మనసై
చేరనీయర స్వామి నీ పాద సన్నిధి ॥వేడు॥

చీకటి మయమగు ఈ జీవితంబున
భక్తను దీపము వెలుగించితివి
చెంత జేరి ఇంక నడిపించగ రారా
నిను జేరువరకు కరుణించలేవా ॥వేడు॥

దయగల తండ్రి తిరుమల నాథా
గ్రహియింప నీయర పరమార్థమును
అంతర్యామివి ఆదిదేవుడ
పదముల వ్రాలెద పాలించర స్వామి ॥వేడు॥

------------

75

దేదీప్యమానముగ  అలరారు నా తండ్రి
దివినుండి భుమికి దిగిరావ యేమి?
దీనుల బ్రోవ జాప్యంబు నీకేల
దయగల తండ్రి నను దరిజేర రారా ॥దేదీప్య॥

బంగారు తొడుగులతో ఒరువెక్కి వుంటివా
బడుగు జనముల బ్రోవ కదలి రాకుంటివా
భక్తుల బాధలు వినిపించవా యేమి
వడ్డికాసుల వాడ శ్రీ వేంకటేశ ॥దేదీప్య॥

ఆర్త పరాయణ బిరుదున్న వాడవు
అందలంబెక్కి నిలుచుంటి వేల
అవనిలో భక్తులు అలమటించేరయ్య
ఆదుకొనగా రారా నా అంతరంగా ॥దేదీప్య॥

భోగ భాగ్యాలతో తులతూగు నా దేవ
అల్లుడను నేను ఆదుకొనగా రావా
ఎపుడు తొలగేనయ్య నాలోని సంశయము
ఎపుడు కాంతూనయ్య నీ దివ్య రూపము ॥దొదీప్య॥

----------

76
దీనోద్ధారుడవు నీవనీ తెలిసి
దీవింప రమ్మని వేడితిని దీనముగ
కరుణ ఇక కలుగదా కర్మంబు తీరదా
కలియుగ దైవమా శ్రీ వేంకటేశ ॥దీనో॥

కలుషితంబగు ఈ కాయము మీద
కామంబు ఇంకను తీర లేదయ్య
ఈ మాయ నుండి విడివడు మార్గము
నీవు గాక నాకు వెరెవరు జెప్పెదరు ॥దీనో॥

అభయ హస్తుండవని ఎరిగి నే జేరితి
ఆకలి గొన్న ఆవు దూడను వోలె
అక్కున జేర్చి అలకరించరా తండ్రి
పరిపూర్ణముగ నిను నమ్మిన వాన్ని ॥దీనో॥

ప్రణమిల్లుతును నీకు పద్మావతీ రమణ
చేయూతనిచ్చి చేరదీయర దేవ
దీనార్తినై నిన్ను వేడుచున్నాను
నిలుపుకొను నీ పేరు దీనోధ్ధారక ॥దీనో॥

----------

77
తిట్టునది నీవె దీవించునది నీవె
దూషణ భూషణాలు నీవే కదా
తెలిసి కొనలేనయ్య దీనంతరార్థము
తిరుమల వాసా తిరువేంకటేశ ॥తిట్టు॥

కన్నీరు కారగ కష్టాలు నీవయ్యా
కనుపొరలు కమ్మగ సౌఖ్యాలు నీవయ్యా
తెలిసికొనవలేనయ్యా దీనర్ధమేమిటో
తిరుమల వాసా తిరువేంకటేశ ॥తిట్టు॥

గర్వంబు పొడసూప సన్మానము నీదె
కుంచించుకుపోవు అవమానము నీదె
మానావమానములు మర్మము నేనెరుగ
తిరుమల వాసా తిరువేకంటే ॥తిట్టు॥

తెలిసికొన బుద్దియ్యా తేరుకొన శక్తియ్యి
ఈ వింత చిత్రాల వివరణ నాకియ్యి
మనిషిగా బ్రతుకుటకై నీ మంచి మనసియ్యి
నిను కొల్చి తరియింప నిశ్చల భక్తియ్యి ॥తిట్టు॥

--------

78

మేలుకో మా అయ్యా మేలుకోవయ్యా
మేలుకొని శ్రీ రమణ మమ్మేలుకోవయ్యా

సన్నిధి గొల్లడు దివిటీతో వచ్చేను
వెను వెంటవచ్చిరి అర్చక స్వాములు
ఊర్ధ పుండ్రాలతో బ్రహ్మ ముహూర్తములోన
గోవింద గోవింద అని కొలుచుకుండ ॥మేలుకో॥

వరాహస్వామికి ముందుగా కైమోడి
పెద్ద పలక గంట శుభముగా మ్రోగించి
అదిగొ తెరిచిరి స్వామి మహా ద్వారమును
క్షేత్ర పాలకులకు ముందు సాష్టాంగముజెసి ॥మేలుకో॥

జియ్యరు గారితో అరెదెంచె పేష్కారు
సుప్రభాతపు సేవలందియ్యా నీకు
ఆదికవి వంశజుడు జేరి ముందుగ పాడు
భక్తులు వరుసగ నీ కొరకు నిలువ ॥మేలుకో॥

బంగారు వాకిలి తెరిచిరి జూడు
అర్పింపగ నీకు పాలు, చెక్కర, వెన్న, తాంబూలాలు
దీపాలు అవిగో వెలిగించి రయ్యా
లేచిరా యింకా భక్తులను ఏలగా ॥మేలుకో॥

దంత ధావనమయ్యె జిహ్వా లేపనమయ్యె
అనుష్ఠాన క్రియలన్ని అర్పించిరదిగో
నవనీతము పాలు, చక్కెర నైవేద్యంబు
సుగంధ తాంబూల మిదిగో స్వామి ॥మేలుకో॥

నవనీత ఆరతిలో కొంగ్రొత్త వెలుగులో
కన్నుల పండుగగ కనిపించే నా స్వామి
కలియుగ దైవమా శ్రీ వేంకటేశ్వర
దివ్య మంగళమూర్తి దివ్యదర్శన మిదిగో ॥మేలుకో॥

అర్పించిరదిగో అర్చక స్వాములు
అర్ఘ్యపాద్యాలు అనుష్ఠానుపచారాలు
కౌతుకమూర్తగు భోగ శ్రీనివాసునికి
ఆకాశ గంగతో అభిషేకాదులు ॥మేలుకో॥

పురుష సూక్తలతో శ్రీ వారి పాదాలు
కడిగిరి మొదట ఆకాశ గంగతో
ఏకాంత వాసం లో అలంకారమవుతుండ
చెప్పె పాసురాలు జియ్యరు స్వాములు ॥మేలుకో॥

తోమాల సేవలో శ్రీ స్వామి వారిని
అలంకరించి చూడు అతి వైభవముగా
వేయి కన్నులైన వెలతెల బోవును
కంటి నిండా చూడ కళగల తండ్రి ॥మేలుకో॥

తిరుప్పావై అతిశ్రావ్యముగ పాడ
అలంకరింతురయ్యా ఇతర దేవతలు
ఒక్కొక్క మాలలో ఒక్కొక్క కళతో
వెలుగొందు చూడరే కళ్యాణ మూర్తి ॥మేలుకో॥

కొలువుకు వేళాయె స్నపన మండప మందు
కనక సింహాసనంపై వేంచేసిరి స్వామి
పరిచారికలు చేరి చామరలు వీచ
కొలువుదీరెనయ్య అఖిలాండ నాయకుడు ॥మేలుకో॥

బియ్యము పైకము దానము ఇచ్చిరి
అర్చక స్వాములు దర్బారు నందు
పంచాంగ శ్రవణము ఆదాయ లెఖ్ఖలు
విన్న వింతురు విభునకు భక్తి మీరగను ॥మేలుకో॥

---------

79

భజన సేయరే మహాగణపతిని
విఘ్న నాశక దివ్య గణపతిని
గీతా రచనా జ్ఞాన గణపతిని
మూషిక వాహన మోద గణపతిని
"ఓం గం గణపతియే నమః" ॥భజన॥

భజన సేయరే ఆంజనేయుని
అతిబలవంతుని రామ భక్తుని
భావములోన బాహ్యమున నందున
దశరధనందుని కొలిచిననాన్ని
"ఓం ఆంజనేయాయ నమః" ॥భజన॥

భజన సేయరే తిరుమల వాసుని
వేంకటేశుని వరద హస్తుని
అఖిలాండ బ్రహ్మాండ నాయకుని
ప్రణవ స్వరూపుని పద్మా రమణుని
"ఓం నమో వేంకటేశాయ" ॥భజన॥

విఘ్న నాశక గణపతి నమః
వేద విశారద మారుతి నమః
తోడు నీడగ నిలువుమ నాతో
చేరికొలుతుమా వేంకన్నని మీతో ॥భజన॥

------------

80
అజ్ఞానినైతేనేమి అహంకారినైతే నేమి
కామ, క్రోధ, లోభ, మోహముల చేత జిక్కివుంటేనేమి
నిన్ను నమ్ముకొన్న వాన్ని నిన్నే శరణన్న వాన్ని
చెరదీసి ఆదుకోర చిద్విలాస తిరుమలేశ ॥అజ్ఞాని॥

చేయూతనివ్వర స్వామి నిన్ను చేరనీయర స్వామి
నిన్ను పొందనీ బ్రతుకు వ్యర్థమని తెలుసుర స్వామి
కనుల పొరలు విప్పర స్వామి కలుషముల కడుగర స్వామి
కరుడు గట్టిన ఈ బ్రతుకుని కరుణించి బ్రోవర స్వామి ॥అజ్ఞాని॥

పూర్వజన్మస కర్మ భారములు
ఈ జన్మములోనే మోయనెంచితి
నీదయవుంటె తోడుగ నిలిచితె
కొండలినైన పిండి చేయనా ॥అజ్ఞాని॥

తెలిసో తెలియకో చేసితి తప్పులు
తెరు వెరుగక నే నింతకు ముందు
కోరికలను గుఱ్ఱాలను పట్టి
పగ్గం వేయర పాపవినాశక
చేరనీయర నీ పాదాలను ॥అజ్ఞాని॥
---------------
81
సంసారమనెడి సాగరమందున
చిక్కుకుంటిరా చింతలతోటి
విశ్వాసమనెడి వెలుగును యిచ్చి
వెతలను దీర్చర శ్రీ వేంకటేశ్వర ॥సంసార॥

ఆశలనెడి పెను దోపిడి దొంగలు
చెంత చెరినవి చీకాకు పెట్టగ
దీనముగా నే వేడుచుంటినిరా
వేగమె రారా శ్రీ వేంకటేశ్వర ॥సంసార॥

కన్నుల నీరుకు కారణమేదియో
          కడుగుచుంటివా నీవు నా అంతః రంగమును
జన్మ గతిని ఇక త్రిప్పి వ్రాయరా స్వామి
          కరుణాసాగర కస్తూరి తిలక ॥సంసార॥

నీ నామ స్మరణమె నను బ్రోచు మంత్రము
          నీ దివ్యరూపమె నా కంటి వెలుగు
నిను జేరు మార్గమె నా రాచ బాట
          నీ పాద శరణమె నా జన్మ హక్కు ॥సంసార॥

----------

82
కనుగొనలేనయ్య కారణం బేదో, శ్రీప్రతి
మాయ మర్మాలలో మనసు మునకలు వేయ
మతిచెడి భ్రాంతిలో బ్రతుకు ఈడ్చేటపుడు
మనసులోనే బాధ పైకి రాలేనపుడు ॥కనుగొన॥

కష్టాలసుడులలో మునిగి తేలేటపుడు
జీవితము చీకటై దిక్కుతోచనపుడు
కోరిన కోర్కెలు నెరనేర నపుడు
తికమక ఊహలతో మనసు చెదరి నపుడు ॥కనుగొన॥

సంసార బంధాలు గొలుసులైనపుడు
ఎదురు దెబ్బలు తగిలి సాగలేనపడు
చిక్కు ముళ్ళతొ మనసు ముడిపడి నపుడు
దినదిన గండముగ జీవించు నపుడు ॥కనుగొన॥

కనువిప్పు కలగాలి చీకటి పోవాలి
భక్తును జ్యోతితో బాటను వెతకాలి
మనసు కుదుట పరచి మంచినే యెంచుతు
మాయను త్రెంచుకొని ముందుకు సాగాలి ॥కనుగొన॥

----------

83
పదవె సిన్నారి తల్లి
పరమాత్మని జూడ
పదవె బంగారు తల్లి ॥పదవె॥

ఏడుకొండలోడంట, యెంకన్న పేరంట
ఎన్ని మెట్లెక్కుతె, అంత దగ్గరవుతడంట ॥పదవె॥

శంఖచక్ర ధారియంట, సింతలన్ని దీర్చునంట
తలనీలాలర్పించుతె, తరియింతుము మనమంట ॥పదవె॥

పామరులకు పండితులకు, బేధమేమి లేదంట
గోవింద అంటె సాలు, గొడవలన్ని తీరునంట ॥పదవె॥

విష్ణు శివ మయ మంట, కొంగు బంగార మంట
కోరిన కోర్కెలు దీర్చ, కొండత దేవుడంట ॥పదవె॥

ఆనంద నిలయుడంట, శేషాద్రి వాసుడంట
శ్రీదేవికి భూదేవికి, సెలికాడు ఇతడంట ॥పదవె॥

చూడముచ్చటోడంట, ముల్లోకాల నేలునంట
మురిపెముతో కొలుసుతె, ముక్తినే ఇస్తడంట ॥పదవె॥
-------------
84
విన్నవించెద వినుము సోదర
విఘ్నేశ్వర శ్రీ విద్యారంభా
చేర నెంచెద శ్రీ వేంకట రమణుని
విఘ్నముల తొలగించి బ్రోవరా ॥విన్న॥

అడుగడుగు కడు ఆటంకాలతో
ఆగుచుండెను నా సాధన యాత్ర
దశకంఠునిదె దర్ప మణచిన
ధీశాలివి నువు గణములు నాయక ॥విన్న॥

అల్పుడిమీద ఆగ్రహమేల
పిచుక మీద బ్రహ్మాస్త్రము యేల
అనుగ్రహించుమ ఆదరించుమ
తోడుగ నిలచి నాకు త్రోవ జూపుమ ॥విన్న॥

గజముఖ వదన వందిత చరణ
వేద విశారద విఘ్న నాశక
వేడెద నిన్ను వెడుక మీరగ
దారిని ఇచ్చి ధన్యుని జేయుము ॥విన్న॥

---------

85

చదువులతల్లి జ్ఞాన సరస్వతి
శ్వేతాంబర ధరి జగత్ వ్యాపిని
ముని జన వందిత మోక్ష ప్రదాయని
పదముల వ్రాలెద బాసర వాసిని ॥చదువు॥

చిద్విలాసిని సుందర రూపిని
కామరూపిని కరుణావల్లరి
విద్యా దాయిని వరద ప్రదాయిని
వందనమమ్మ బాసర వాసిని ॥చదువు॥

శోక వినాశిని బుద్ధి వివర్ధిని
వీణా వాదిని వందిత చరణి
సకల కళల సామ్రాజ్ఞ సరస్వతి
పాలయమాం పాహి బాసర వాసిని ॥చదువు॥

శుభకరి శ్రీకరి వేద విశారది
అజ్ఞానాంధకార విధ్వంసిని
అభయ ప్రదాయని పరమేశ్వరి భగవతి
పరిపాలించవె బాసర వాసిని ॥చదువు॥

జ్ఞాన సిద్ధి వైరాగ్య ప్రదాయిని
భుక్తి ముక్తి కాంతి ప్రసారిని
ఓంకార రూపిణి పర బ్రహ్మిని
దీవెనలిమ్మా బాసర వాసిని ॥చదువు॥

---------

86

గుప్పెడు మనసులో గూడు కట్టినవి
గుణగణాలనె గత జన్మ వాసనలు
గుర్తెరిగి నువ్వు గ్రహించుకుంటె
గడ్డికరతువె నువ్వు మనసా, నా మనసా ॥గుప్పెడు॥

వ్యధలతో నువ్వు వ్యధల పాలైదువు
వారని వీరని వేరు చేసెదవు
అందలంబెక్కి ఆడెద నంటవు
అంతకు అంత దిగజారు తుంటవు ॥గుప్పెడు॥

ధర్మము తప్పి దివ్యతచచ్చి
దిగుతువె గోతిలా దిక్కు తోచకనె
చేతులు కాలితె ఆకులు పట్టుట
అందలానికి నువ్వు నిచ్చెన వేయుట ॥గుప్పెడు॥

దేముడు లేడనె పిచ్చి వాదన మాని
ధ్యానము చేయవె పరమాత్మ చేరుకై
దారియు తెన్నుయు అన్నియు వాడె
ఆ బాటయె చివరికి రాజ మార్గము ॥గుప్పెడు॥
-------

87
పరుగులాట నీకు ఏలర నరుడా
పరమాత్ముని నువు తెలుసుకో నరుడా
పాలను త్రాగె కోరిక మాని
నీటితోనె నువు తృప్తిని చెందరా ॥పరుగు॥

కలియుగంబిది తెలుసుకు మసలుకో
కోరికలకు ఇంక పగ్గాలు వేసుకో
బాధ్యత యేరిగి బ్రతుకును దిద్దుకో
గురుతెరిగి నీ గమ్యము మార్చుకో ॥పరుగు॥

కాలము తీరిన జీవన భ్రమరము
పువ్వు పువ్వు రుచి పొందక మానదు
మానవ జన్మ మరల కష్టంబు
మతి చెడిన భ్రమరపు దారి ఇక మానుకో ॥పరుగు॥

అన్ని వేళల ఇక ఒకటే మంత్రము
'హరిఓం' 'హరిఓం' 'హరిఓం' అనరా
కరముల మ్రొక్కర పదముల వ్రాలర
కలనైన మరువకు ఈ సత్యము నువ్వు ॥పరుగు॥
----------

88
ఎన్ని జన్మల పుణ్యఫలమొ ఇది
ఎత్తితివి నువ్వు మానవ జన్మ
పాపము జేయుట పరమ మూర్ఖంబు
సత్యము యిదియె నిశ్చయంబుగను ॥ఎన్ని॥

ఎన్ని యోనుల నుండి వచ్చితివొ నువ్వు
యెరుగ లేవుగ ఆ సత్యము ఇపుడు
మానవ జన్మె అనువగు మార్గము
ముక్తిని గోరు మోక్షగామికిని ॥ఎన్ని॥

పరమ పదమను సోపాన పఠములో
పాములుయెన్నొ నిచ్చెనలెన్నో
విషయ వాసనల పాముల కాదని
ఎక్కవె నిచ్చెన ఏడుకొండలకై ॥ఎన్ని॥

నామము తలుపుము రూపము మరువకు
రక్తిని పొందుము అనురక్తి తపనతొ
ఏవిధి కొలిచిన ఏ పేరు పిలిచిన
సులభ సాధ్యుడు శ్రీ వేంకటేశ్వరుడు ॥ఎన్ని॥
-------
89
దేదీప్యమానముగ దిశదెశలు వెలిగేటి
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం బహుదివ్య నీరాజనం ॥దేదీ॥

ఏడుకొండల వెలసి భకుల్త బ్రోచేటి
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం మెండుగా నిండైన నీరాజనం ॥దేదీ॥

గోవింద అని పిలువ ఓయని పలికేటి
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం మది పొంగ నీరాజనం ॥దేదీ॥

తరగని సిరులతొ తిరుమలలొ వెలిసిన
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం మదినిండ తలపుల నీరాజనం ॥దేదీ॥

నిత్య కళ్యాణంతో నిరతము వెలిగేటి
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం ప్రతి నిత్య నీరాజనం ॥దేవీ॥

శేషాద్రి గిరిపైన స్థిరముగా వెలిసిన
శ్రీ వేంకటేశునికి నీరాజనం
భక్తి నీరాజనం నిలువెత్తు నీరాజనం ॥దేవీ॥
----------
90
అంతా వేంకటమయం
జగమంతా వేంకటమయం
వెలుగును యిచ్చే వేంకటేశుని
చిరునవ్వుల శోభమయం ॥అంతా॥

అంధకారమగు అవధియందున
భక్తి, జ్ఞాన, జ్యోతిమయం
అల్పుడు అధికుడు బేధములేక
అంతా సమతమయం ॥అంతా॥

మంటలు జిమ్మెడి మండుటెండలా
చిరుజల్లుల సేదమయం
కష్టములనెడి కడలియందున
తీరము జేర్చె తోడు మయం ॥అంతా॥

ఆరని ఆకలి మంటలందున
పసందైన బహు విందు భోజనం
తరగని భక్తితో నమ్మిన వారికి
భవబంధ మోచక ముక్తి పథం ॥అంతా॥
-------
91
ముకుంద మాధవ మురళి మనోహర
మోహన రూప హరే హరే
కాళియమర్దన కంస సంహారక
కలచేల మిత్ర హరే హరే ॥ముకుంద॥

‘గోపి‘లోల గీతాచార్య
గోవర్ధన గిరిధర హరె హరె
గోపాల బాల గోకుల నందన
గోవింద కృష్ణ హరె హరె ।।ముకుంద।।

నవనీత చోర నంద కుమార
యదుకుల తిలక హరె హరె
పాండవ దూత పరమ పవిత్ర
పార్థ సారథి హరె హరె ।।ముకుంద।।

మురహరి శ్రీహరి మాయాతీత
ముని జన వందిత హరె హరె
రాధా మాధవ రాజీవ లోచన
రాక్షస మర్దన హరె హరె ।।ముకుంద।।

జగదోద్ధారక జగత్ గురం కృష్ణ
పరమ దయాళో హరె హరె
ఆనందనిలయ హరి నారాయణ
ఆత్మ స్వరూప హరె హరె ।।ముకుంద।।
--------
92
(ఈ) తిరుమల దాసుడు తిరుమల వచ్చెను
మరువక నిరతము మదినిన్నె గొలుచుచు
తిమిరంబను తెరతియ్యగా వేడుచు
తిరుమల వాసా శ్రీ వేంకటేశ ।।తిరుమల।।

పదకవితా పితామహ బిరుదాంకితుండగు
అన్నమయ్యను కాచి బ్రోచిన దేముడవు
కాని వాడన నేను కినుకేల నాపైన
కావవె వరదా కమలావల్లభ ।।తిరుమల।।

ఆరునెలలో మూడువ పిలుపిది
ఆర్తితో వచ్చితి ఆదరింతువని
అజ్ఞానమను అడ్డు తొలగించి
ఆదుకొనరా నా ఆరాధ్య దైవమా ।।తిరుమల।।

బ్రోచితివి నువ్వు ముందు యెందరినో
నను బ్రోవ నీకు జాగేలనయ్యా
నిను జేరుటయే నా జీవిత ధ్యేయము
నిను పొందుటయే నా పరమావధి ॥తిరుమల॥
---------
93
సతతము నిన్నే మదిలో కొలుతును
తల్లీ దుర్గ మహిశాసుర మర్దిని
మహిని బ్రోచిన బ్రహ్మ తేజశ్విని
శంకరి శివకరి శోభిత శ్రీకరి ॥సతతము॥

మధుర మీనాక్షి కంచి కామాక్షి
కన్నెవై వెలసిన పరమేశ్వరి ఈశ్వరి
జగముల నేలెడి జగదంబవు అంబా
వైష్ణవి మాతా వరద ప్రదాయిని ॥సతతము॥

ఓంకార స్వరూపిని ప్రణవ నాదిని
శ్రీ లలితాయై వెలగెడి శ్రీ విద్యా రూపిణి
ముగ్గురమ్మలకు మూల స్వరూపిణి
అమృత వల్లరి ఆనంద దాయిని ॥సతతము॥

అమ్మలయమ్మ ఆది పరాశక్తి
దయగల తల్లి తిమిర సంహారిణి
సృష్టి, స్థితి, లయకారిణి జనని
పాలయమాం పాహి పరమ పావని ॥సతతము॥
--------
94
నా గురించి నాకు తెలుసు
నే నెంతగ యెదిగానో తెలుసు
పారమార్థిక మందు గాని
ప్రాపంచిక మైతేనేమి ॥నాగురించి॥

ప్రజలకేమి తెలుసు సత్యము
పలు విదముల పలుక నెంతురు
కొంతమంది పొగడుదురు
మరి కొంతమంది తెగడుదురు ॥నాగురించి॥

పాతజీవితాన్ని పూర్తిగా
పాతిపెట్టి బ్రతుక నెంచితి
ప్రేమతోటి బ్రతుకు పొదిగి
పరమాత్ముని కొలువ నెంచితి ॥నాగురించి॥

శ్రీ వేంకటేశుడే వేల్పుడు ఇలలో
విశదముగనే తెలుసుకొంటిని
ఆశ్రితజన పాలకుడు ఇతడు
ఆదరించునని నమ్మియుంటిని ॥నాగురించి॥
-------
95
రక్షించగ రావయ్య రామచంద్ర మహా ప్రభో
దురితములను దుష్ట శక్తులు దారుణముగ బాధపెట్ట ॥రక్షింపగ॥

మరి మరి చెప్పిన గాని మనసేమో మాట వినదు
మంచి అన్న మాట ఒంటబట్ట నీయదు
ఆధ్యాత్మిక చింతనలో అణువంత శ్రద్ధ లేదు
అలసత్వమె అభి శాపమై అడ్డంకులు పెట్టుచుండ ॥రక్షింపగ॥

శరణంటిని ఆంజనేయుని రామభక్త శ్రేష్ఠుని
జ్ఞాన, భక్తి బోధనలతో నడిపించగ తన తమ్ముని
శారీరిక మానసిక బలమునిచ్చి సేద దీర్చి
వినయ విధేయతలలో తను తోడుగ నడిపింపగ ॥రక్షింపగ॥

శ్రీరామ నవమి నాడు సీతమ్మ మీద ఆన
దండింపగ రావయ్య నాలోని దనుజులను
శరణన్న వారిని చేరదీసి కాతునని
చేతులెత్తి వేడుచుంటి శ్రీ రామచంద్ర మహా ప్రభో ॥రక్షింపగ॥
--------
96
శ్రీ వెంకటేశ శ్రీ శ్రీనివాస
శేషాద్రి నిలయ స్థిరచిత్త వాస ॥శ్రీ॥

కన్నీళ్ల తోటి కడవడు కాలము
కళకళలాడును నీ కృప వుంటె
ఆర్థితోటి నిన్ను అర్థిస్తే చాలయ్య
దివినుండి భువికి దిగివచ్చి బ్రోచేవు ॥శ్రీ॥

కడివెడు కన్నీళ్ళు కార్చిన ఫలమేమి
కమలనాభుని నువ్వు కొలవనీనాడు
దినమొక గండముగ జీవించు సమయమున
దీనముగ ప్రార్థిస్తే తీర్చును కష్టములు ॥శ్రీ॥

పైపైని పూజలతో ఫలితము శూన్యంబు
మదియందు నీ రూపు చూడలేకుంటే
మనిషియే మాధవుడిగ వెలగాలి ఇలలో
మంచియన్నది పెంచి ప్రేమను పంచి ॥శ్రీ॥
--------
97
కొలువగరారో కొండత దేవున్ని
కోరిన విద్యలకెల్ల కొలువైన దేవున్ని ॥కొలువగ॥

పాప పుణ్యాలకు అతీతమైన దేవున్ని
పరమార్థిక జీవులకు పరమ లక్ష్యమైన హరిని ॥కొలువగ॥

ఆదిమధ్యాంత రహితమై అలరారు దేవున్ని
అజ్ఞానపు చీకటిని అవలీల దాటించు హరిని ॥కొలువగ॥

కుల మత బేధాలు మాని కొలచేటి దేవున్ని
కోరుకున్న వారి కొంగు బంగారమైన హరిని ॥కొలువగ॥

వేదాతీతమైన వరద వేంకట రమణుని
చిరునవ్వు వెన్నెలలో చింతలు దీర్చేటి హరిని ॥కొలువగ॥

వేదాద్రి నిలయున్ని వడ్డి కాసులవాన్ని
శ్రీ లక్ష్మీ తోడ కూడి కొలువున్న హరిని ॥కొలువగ॥
--------
98
ప్రప్రథముగ నే పూజింతునయ
పార్వతి నందన గజ ముఖ వదన
విఘ్నంబులను తొలగించవయ
వేడుకొందును విఘ్న నాశక ॥ప్ర॥

చేరవలెను నే శ్రీపతి పదముల
నన్ను మలచిన దేవ దేవుల
సుద్ధి బుద్ధి దాతవు నీవు
బుద్ధిని గలిపి బోవర సోదర ॥ప్ర॥

పిదప మ్రొక్కెద అంజని సుతుని
అతి బలవంతుని రామ భక్తుని
భక్తి, జ్ఞాన బోధన జేసి
బ్రోవుమయా ఈ తమ్ముని సర్వదా ॥ప్ర॥

వినయమందున నిన్ను మించవలె
భక్తి యందున నిన్ను బోలవలె
నే చేరవలె తిరుమల వాసుని
రాముడె వెంకట పతియైన దేవుని ॥ప్ర॥

----------

99
ఓం నమో వేంకటేశాయ
ఓం నమో వేంకటేశాయ
ఓం నమో వేంకటేశాయ

పతితులను పరమాత్ముల బ్రోచెడి
పరమ మంత్రము ఇదియే మనసా ॥ఓం।

మునులను సురులను ముదముగ బ్రోచెడి
మూల మంత్రము ఇదియే మనసా ॥ఓం॥

కూరిమిగా కోర్కెలు తీర్చెడి
కామధేనువు ఈ మంత్రమె మనసా ॥ఓం॥

సుజనులనైన దుర్జనులను ఐన
దరిజేర్చి కాచెడిది ఈ మంత్రమె మనసా ॥ఓం॥

తరతమ బేధము జూడక బ్రోచెడి
తారక మంత్రము ఇదియే మనసా ॥ఓం॥

జీవితంబులో కడదాక నిలిచెడి
కడు సత్య మంత్రము ఇదియె మనసా ॥ఓం॥

పుణ్యపాప బంధములును ద్రుంచెడి
ముక్తి మంత్రము ఇదియె మనసా ॥ఓం॥
--------
100
మాటలు నన్ను మూగవాడిని జేసె
ఏ పదాలతో నిన్ను పొగడుదును తల్లి

సంగీత, సాహిత్య, జ్ఞానము లేదు
ఏల పాడెదనమ్మ నీ మహిమ నేను
చల్లని తల్లివి పాప పరిహారివి గంగ
తార తమ్యము లేక తరియింతు వందరిని ॥మాటలు॥

శివమెత్తి నువ్వు చిందులు వేసిన
ధిమి ధిమి ధిమి యంచు శివ తాండవంబగు
గళ గళ గళ యంచు నువు గర్జన జేసిన
గరళాకంఠుడే గజ్జె కట్టేనని దోచు
నెమ్మదిగ నీవు నిలకడతో నడచిన
సరిగమ పదనిసలు నీదు హొయలుగ పలుకు ॥మాటలు॥

విష్ణు పుత్రిక నీవు శంకరుని సతివి
దివినుంచి భువికి దిగివచ్చినావు
నరుని పాపము కడుగ నడయాడు తల్లి
నాయందు దయవుంచి నను బ్రోవవమ్మా
సంగీత సాహిత్య సామ్రాజ్ఞని నీవు
ఎన్ని జన్మలకైన నిను పొగడగలన ॥మాటలు॥

Sri P Gopi Krishna
# 706 Fancy Apartments
19 Vasundara Enclave
Delhi 110096.
Mobile: 09899929066